కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 26 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 267 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## వాజ్‌పేయి నాణేన్ని విడుదల చేసిన ప్రధాని

వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రముఖులు




2

## మెదక్ చర్చి గేట్లు మూసివేత

40 నిమిషాల సేపు ప్రధాన రహదారులో ట్రాఫిక్ నిలిపివేత

జిల్లాలో రేవంత్ పర్యటించిన నేపథ్యంలో ఇబ్బందులు



2

# కేన్-బేట్వా నదీ అనుసంధానం




ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన

ఖాండ్వా జిల్లాలోని ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు వర్చువల్‌గా ప్రారంభం

నదుల అనుసంధానంతో 60 లక్షల మందికి తాగునీరు: ప్రధాని మోదీ

2

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కాంగ్రెస్

### ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు : కిషన్ రెడ్డి



**హైదరాబాద్ డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేడ్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసిన అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేడ్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు. 1954 నుంచి 88 వరకు నెహ్రూ,

..మిగతా 2లో

## ఎన్టీఆర్ మార్గ్‌లో...

# అంబేడ్కర్ విగ్రహానికి తాళాలు

### సినీ పరిశ్రమను ఆంధ్రాకు తరలించే యత్నం చేస్తున్న కాంగ్రెస్

- అంబేడ్కర్ చరిత్ర తెలిపేలా ఉన్న గదుల్లోకి వెళ్లనివ్వడం లేదు
- అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు
- సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి ఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదు
- అల్లు అర్జున్ విషయంలో ఏదో మతలబు ఉంది
- అల్లు ఎపిసోడ్ వెనక అనేక అనుమానాలు
- కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడకుండా

అధిష్టానం అదుపులో పెట్టాలి: కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్ డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. 'ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి తాళాలు వేశారు. ఆయన చరిత్ర తెలిపేలా ఉన్న గదుల్లోకి వెళ్లనివ్వడం లేదు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి ఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదు. భాజపా ఒత్తిడి మేరకు గత భారాస ప్రభుత్వం ఆ విగ్రహ నిర్మాణం పూర్తి చేసింది. అంబేడ్కర్‌కు సంబంధించిన పంచ తీర్థాలను రాహుల్ గాంధీ దర్శనం చేస్కోవాలి. అల్లు అర్జున్ ఎపిసోడ్ వెనక చాలా అనుమానాలు వస్తున్నాయి. సినీ పరిశ్రమ ఆంధ్రాకు పోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీ ఆంధ్రాకు తరలివెళ్తే తెలంగాణకే నష్టం. మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకుండా వారి అధిష్ఠానం అదుపులో పెట్టాలని బండి సంజయ్ అన్నారు.



# ఆంధ్రాను ఆదుకోండి

### బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు పెంచాలని వినతి

పోలవరం సహా పలు అభివృద్ధి పథకాలపై చర్చ

8న రైల్వేజోన్ శంకుస్థాపనకు ఆహ్వానం..

ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

**న్యూఢిల్లీ డిసెంబర్ 25(నిఘా న్యూస్):** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోడీని సీఎం కోరినట్టు తెలిసింది. గత ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పోలవరం ప్రాజెక్టు పనుల్లో పురోగతిని చంద్రబాబు వివరించినట్టు సమాచారం. దాదాపు గంటకు పైగా ప్రధానితో చంద్రబాబు సమావేశం కొనసాగింది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశంలో పలు అంశాలు చర్చించారని సమచారం. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై భేటీలో చర్చించినట్టు సమాచారం. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యేందుకు వెళ్లారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోడీ ఏపీలో పర్యటించనున్నారు. జనవరి 8న ప్రధాని మోడీ ఏపీ పర్యటనకు రానున్నారు. రూ. 85 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిసింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విశాఖ రైల్వే జోన్‌కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీ నిర్మించే ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. నవంబరులో జరగాల్సిన ప్రధాని పర్యటన తుఫాన్

..మిగతా 2లో



## తిరుమలలో ఉత్తరద్వార దర్శనం

### టిక్కెట్ల అమ్మకాలు పూర్తి

**తిరుమల డిసెంబర్ 25(నిఘా న్యూస్):** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీవారి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున తిరుమలకు తరలివస్తు ఉంటారు. శ్రీవారి ఆలయంలో ఏడాదికి పది రోజులపాటు మాత్రమే భక్తులను అనుమతించే వైకుంఠ ద్వార దర్శనం కోసం ప్రతి హిందూ భక్తుడు పరితపిస్తూ ఉంటారు. దీనితో వైకుంఠ ద్వార దర్శనానికి డిమాండ్ ఎప్పటికప్పుడు పెరిగిపోతూ వస్తూ ఉంది. ఈ ఏడాది కూడా టికెట్లు కలిగిన భక్తులను మాత్రమే వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించాలని నిర్ణయించింది టీటీడీ. గత ఏడాది తరహాలోనే వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి టికెట్లను ముందస్తుగానే కేటాయించేలా ఏర్పాటు చేస్తుంది టీటీడీ.. ఆన్‌లైన్ సంబంధించిన టికెట్లను 23 ,24వ తేదీలలో విడుదల చేయగా ఆఫ్‌లైన్‌కు సంబంధించిన టికెట్లను జనవరి ఎనిమిదో తేదీ రాత్రి నుంచి విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తుంది టీటీడీ. 23వ తేదీ ఉదయం 11 గంటలకు శ్రీవాణి దర్శన టికెట్లను రోజుకు 18 వందల చొప్పున

..మిగతా 2లో

## సీఎంతో నేడు

# టాలీవుడ్ ప్రముఖుల భేటీ



### కమాండ్ కంట్రోల్ వేదికగా సమావేశం

చిరంజీవి తదితరులు హాజరు కానున్నట్లు సమాచారం

**హైదరాబాద్ డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు సమావేశానికి అపాయింట్‌మెంట్ ఖరారు అయింది. గురువారం గంటలకు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖులు సమావేశం కానున్నారు. టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజుతో పాటు పలువురు నిర్మాతలు, దర్శకులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. ఇక ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా తదితరులు ఈ

..మిగతా 2లో

## విశాఖ ఉక్కుపై...

# కేంద్రం మంత్రితో బాబు చర్చలు

### మిత్రపక్షాల మధ్య మరింత సమన్వయం

ఎన్డీఏ పక్షాల భేటీలో

అమిత్ షా చంద్రబాబు తదితరుల హాజరు



**న్యూఢిల్లీ డిసెంబర్ 25(నిఘా న్యూస్):** పార్లమెంట్ లోపల, బయటా మిత్రపక్షాల సమన్వయం మరింత పెంచుకోవడంపై ఎన్డీయే పక్షాలు దృష్టి సారించాయి. ఈ మేరకు దిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే పక్షాల ముఖ్యనేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలుగుదేశం అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు, జేడీఎస్ ముఖ్యనేత

..మిగతా 2లో




2

ఆసుపత్రిలో శ్రీతేజ్‌కు

## రెండు కోట్ల సాయం

చెక్కును దిల్‌రాజ్‌కు అందించిన అరవింద్



2

ఢిల్లీ ముఖ్యమంత్రిని

## అరెస్టు చేస్తారా?

మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు అనుమానాలు

# సీఎంతో నేడు టాలీవుడ్ ప్రముఖుల భేటీ





మొదటి పేజీ తరువాయి...

సమావేశంలో పాల్గొనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా సినిమా పరిశ్రమల సమస్యలే ఎజెండాపైనే చర్చ జరగనుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కానీ అల్లు అర్జున్ ఎపిసోడ్ నేపథ్యంలో రేపటి భేటీపై తీవ్ర ఆసక్తి నెలకొంది. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన పుష్ప 2 డిసెంబర్ 5వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల్కెంది. అయితే డిసెంబర్ నాలుగవ తేదీ రాత్రి ఈ చిత్రాన్ని హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీ రిలీజ్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ చిత్రాన్ని అభిమానులతో వీక్షించేందుకు హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మిక తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. దీంతో రేవతి అనే మహిళ చనిపోగా ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్ చికిత్స పొందుతున్నాడు. మరోవైపు ఈ వ్యవహారంలో హీరో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. దీంతో అతడు కోర్టును ఆశ్రయించగా, బెయిల్ మంజూరు అయింది. దీంతో అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీలో సైతం ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం వ్యాఖ్యలపై హీరో అల్లు అర్జున్ స్పందించారు. నేపథ్యంలో పుష్ప 2 చిత్రం విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌లతోపాటు ఆ సమయంలో విధుల్లో ఉన్న పోలీసులు సైతం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇంకోవైపు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను టాలీవుడ్ పరిశ్రమకు చెందిన వారు పరామర్శిస్తున్నారు.



## కేన్-బేట్వా నదీ అనుసంధానం

న్యూఢిల్లీ డిసెంబర్ 25 (నిఘా న్యూస్): కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాండ్వా జిల్లాలో ఏర్పాటు చేసిన ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును కూడా ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. కేంద్ర జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేన్-బేట్వా నదుల నుంచి తీసుకువచ్చిన నీటి కలశాలను ప్రధాని మోదీకి అందజేశారు. అయితే ఆ కలశాల్లో ఉన్న నీటిని, ప్రాజెక్టుకు చెందిన నమోనా మోడల్‌పై ప్రధాని మోదీ పోశారు. మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాలకు చెందిన 44 లక్షల మందికి, యూపీకి చెందిన 21 లక్షల మందికి.. నదీ అనుసంధానం ప్రాజెక్టుతో తాగునీటిని అందించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండు వేల గ్రామాల్లోని 7.18 లక్షల వ్యవసాయ కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి.

## మెదక్ చర్చి గేట్లు మూసివేత

**40 నిమిషాల సేపు ప్రధాన రహదారులో ట్రాఫిక్ నిలిపివేత**

**జిల్లాలో రేవంత్ పర్యటించిన నేపథ్యంలో ఇబ్బందులు**

మెదక్ డిసెంబర్ 25 (నిఘా న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాలో పర్యటించారు. క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో మెదక్ చర్చిని సందర్శించారు. అంతకుముందు ఏడుపాయల ఆలయాన్ని సందర్శించి, మొక్కులు చెల్లించుకున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే మెదక్‌కు వచ్చే దారులన్నీ పోలీసులు మూసివేసి అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో 40 నిమిషాల పాటు ప్రయాణికులు, వాహనదారులు నరకయాతన అనుభవించారు. ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోవడంతో పోలీసుల తీరుపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌ను ఎందుకు ఆపారంటూ కొందరు ప్రయాణికులు, వాహనదారులు పోలీసులను ప్రశ్నించగా ముఖ్యమంత్రి వచ్చాడు.. మాకు పై నుండి ఆదేశాలు ఉన్నాయి. మీ వాహనాలకు అనుమతి లేదంటూ పోలీసులు నిలిపివేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ పోయే వరకు మేము వాహనాలను, నార్మల్ ప్రజలను అనుమతి ఇవ్వం అంటూ పోలీసులు తేల్చిచెప్పారు. పోలీసుల చర్యలతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదీ కాంగ్రెస్ పాలన అంటూ పెదవి విరిచారు. ఇక మెదక్ చర్చి వద్ద కూడా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాడని చర్చి గేట్లు మూసివేశారు. దీంతో గేట్ల బయట వేలాది మంది క్రిస్టియన్లు గంటల తరబడి నిలబడిపోయారు. ఓ మహిళ పోలీసులపై తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చింది. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని, సీఎం రేవంత్ రెడ్డి వల్ల సాధారణ ప్రజలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని ఆమె మండిపడ్డారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రిని అరెస్టు చేస్తారా?

**మాజీ ముఖ్యమంత్రి**

**అరవింద్ కేజ్రీవాల్‌కు అనుమానాలు**

న్యూఢిల్లీ డిసెంబర్ 25 (నిఘా న్యూస్): ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలో ఢిల్లీ సీఎం అతిశీని అరెస్ట్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేజ్రీ ట్వీట్ పెట్టారు. త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆప్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం మహిళా సమ్మాన్ యోజన, సంజీవన యోజన పథకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకాలు ప్రకటించడం కొందరికి నచ్చలేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సీఎం అతిశీని తప్పుడు కేసులో అరెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. అంతకంటే ముందు పలువురు ఆప్ నేతల ఇళ్లలో సోదాలు జరగొచ్చని పేర్కొన్నారు.

## తిరుమలలో ఉత్తరద్వార దర్శనం

మొదటి పేజీ తరువాయి...



10 రోజులకు సంబంధించి 18 వేల టికెట్లను విడుదల చేయగా, పదివేల 500 విలువచేసే శ్రీవాణి టికెట్లను భక్తులు గంటన్నర సమయంలోనే కొనుగోలు చేసేశారు. ఇక, 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి పది రోజులకు సంబంధించి లక్షా 40 టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేయగా కేవలం 18 నిమిషాల వ్యవధిలోనే భక్తులు వాటిని కొనుగోలు చేసేశారు. లక్షా 40 వేల టికెట్ల కోసం టీటీడీ వెబ్ సైట్ కి 14 లక్షల హిట్లు వచ్చాయంటేనే అర్థం చేసుకోవచ్చు. స్వామివారి దర్శన టికెట్లకు ఉన్న డిమాండ్. కోటా ముగిసిన భక్తులు టికెట్లు కోసం ప్రయత్నిస్తూనే వున్నారు. ఇక, సర్వదర్శనం భక్తులకు సంబంధించి ప్రతినిత్యం 40 టికెట్ల చొప్పున 10 రోజులకు సంబంధించి నాలుగు లక్షల టికెట్లను ఆఫ్ లైన్ విధానంలో జారీ చేసేలా టీటీడీ ఏర్పాటు చేస్తుంది. 8వ తేదీ రాత్రి ముందుగా వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, ఆ తర్వాత రోజులకు సంబంధించిన టికెట్లను లక్షా 20 వేల టికెట్లను తిరుపతిలో విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న టీటీడీ తిరుపతిలోని ఎనిమిది ప్రాంతాలతో పాటు తిరుమలలో ఒక ప్రాంతం కలిపి మొత్తంగా 91 కౌంటర్ల ద్వారా ఈ టికెట్లను భక్తులకు జారీ చేసేలా టీటీడీ ముందస్తుగా ఏర్పాటు చేస్తుంది. అటు తర్వాత మిగిలిన ఏడు రోజులకు సంబంధించి ఏ రోజు ఆరోజు కోటాను ముందస్తుగా విడుదల చేయనున్నారు. దీంతో వైకుంఠ ద్వార దర్శన టికెట్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు ముందస్తుగానే తిరుపతికి చేరుకునే అవకాశం ఉంది.

## వాజ్‌పేయి నాణెన్ని విడుదల చేసిన ప్రధాని

**వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రముఖులు**



న్యూఢిల్లీ డిసెంబర్ 25 (నిఘా న్యూస్): దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతి ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయి వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు. మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని సద్మెవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, హెచ్‌డీ కుమార స్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.

## విశాఖ ఉక్కుపై... కేంద్రం మంత్రితో బాబు చర్చలు

మొదటి పేజీ తరువాయి...



కుమారస్వామి, ఇతర నేతలు హాజరయ్యారు. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంట్‌లో రేగిన దుమారం సహా పలు రాజకీయ అంశాలపై ఎన్డీయే నేతలు చర్చించినట్టు తెలిసింది. వాజ్‌పేయి శత జయంతి వేళ సుపరిపాలన అంశంపైనా నేతలు సమాలోచనలు జరిపారని సమాచారం. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ఇప్పటికే జేపీసీకి పంపినందున అక్కడ కూడా సమన్వయం ఆవశ్యకతపై చర్చించినట్టు తెలిసింది. మిత్రపక్షాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవడం సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను లోక్‌సభ నియోజకవర్గాల్లో సమర్థంగా అమలు చేసే అంశాలపై చర్చించినట్టు సమావేశం అనంతరం తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. ఎన్డీయే భేటీ తర్వాత భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు 15 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఆ తర్వాత నడ్డా నివాసంలోనే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి సీఎం చంద్రబాబును కలిశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించడంపై చర్చించారు. అనంతరం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చంద్రబాబుతో భేటీ అయ్యారు. రైల్వే జోన్ సహా, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది. చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ, సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో పాల్గొన్నవారిలో జేడీయూ నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ ఆర్ఎల్ఎం అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లప్పల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు, దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పీపీ చౌధరి సారథ్యంలో ఏర్పాటైన జేపీసీ జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయి అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయి ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడిరచిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.



1954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని, కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయి అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయి ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.



## ఆంధ్రాను ఆదుకోండి

మొదటి పేజీ తరువాయి...

కారణంగా వాయిదా పడడంతో శంకుస్థాపనలు నిలిచిపోయాయి. తాజాగా జనవరి 8న ప్రధాని మోడీ అనకాపల్లి జిల్లా పర్యటన ఖరారైంది. ప్రధాని పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి లోకేష్‌తో పాటు, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ పర్యవేక్షిస్తున్నారు. శంకుస్థాపనల కార్యక్రమంలో ప్రధానితో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం మండలంలో పూడిమడకలో ఎన్టిపిసి నిర్మించే గ్రీన్ హైడ్రోజన్ హబ్‌తో పాటు, మరికొన్ని ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపనలు చేయనున్నారు. సుమారు రూ.85 వేల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. విశాఖను గ్రోత్ హబ్‌గా కేంద్రం ప్రకటించింది. ఇదిలా ఉండగా ఏపీ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఢిల్లీలో ప్రధాని సహా కేంద్ర మంత్రులతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ప్రధాని మోడీతో సీఎం సమావేశమయ్యారు. పలు అంశాలను చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఏపీ పర్యటనకు రావాలని ప్రధాని మోడీని స్వయంగా ఆహ్వానించినట్లు సమాచారం. పోలవరం నిర్మాణం వేగంగా జరిగేలా ఆర్థిక వనరులు సమకూర్చాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఇతర ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. పలు ఇతర ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహకారం పై ప్రధానికి వివరించారు. అంతకు ముందు ఢిల్లీలోని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార నివాసానికి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ విచ్చేశారు. సీఎం చంద్రబాబుతో రైల్వే మంత్రి భేటీ అయ్యారు. ఏపీలోని పలు రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు.




## ఆసుపత్రిలో శ్రీతేజ్‌కు రెండు కోట్ల సాయం

హైదరాబాద్ డిసెంబర్ 25(నిఘా న్యూస్): సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి రూ.2కోట్ల సాయం అందజేయనున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు. నటుడు అల్లు అర్జున్ తరఫున రూ.కోటి.. పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధిత చెక్కులను ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అల్లు అరవింద్ అందజేశారు. దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవిశంకర్‌తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. శ్రీతేజ్‌ను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాలుడు తండ్రి భాస్కర్‌తో మాట్లాడారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడిరచారు. 'శ్రీతేజ్ ప్రస్తుతం కోలుకుంటున్నాడని, వెంటిలేషన్ తీసేశారని,. బాలుడు త్వరలోనే మనందరి మధ్య తిరుగుతాడని ఆశిస్తున్నానని అన్నారు. న్యాయపరమైన అంశాల కారణంగా బాధిత కుటుంబ సభ్యులను కలవలేకపోతున్నా. అన్ని రకాల అనుమతులు తీసుకుని శ్రీతేజ్‌ను 10 రోజుల క్రితం పరామర్శించా. ఆ సమయంలో వెంటిలేషన్‌పై ఉన్నాడని అల్లు అరవింద్ తెలిపారు. 'నిన్నటికి, ఈరోజుకి బాలుడి ఆరోగ్యం కాస్త మెరుగు పడిరది. అతడి హెల్త్ కండిషన్ బాగుందని వైద్యులు తెలిపారు. బాలుడి కుటుంబానికి అల్లు అర్జున్, 'పుష్ప 2' నిర్మాతలు, దర్శకుడు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగాం. సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తాం. హీరోలు, దర్శకులు, నిర్మాతలం కలిసి వెళ్తాం. గురువారం సమావేశం ఉంటుందని దిల్ రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ అయినందుకు సీఎంను కలుస్తున్నారా, ప్రభుత్వం, సినీ పరిశ్రమ మధ్య చోటుచేసుకున్న పరిణామాల గురించి వెళ్తున్నారా అని దిల్ రాజును మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తాను చిత్ర పరిశ్రమ వ్యక్తినని, ఇండస్ట్రీ-ప్రభుత్వం మధ్య వారధిగా ఉండాలని సీఎం బాధ్యత ఇచ్చారని, అదే చేస్తున్నానన్నారు. అల్లు అర్జున్‌ను కలిశారా అని అడగ్గా ఇంకా లేదని త్వరలోనే కలుస్తానని చెప్పారు.

## శ్రీకాళహస్తిలో వాజపేయి శత జయంతి ఉత్సవాలు



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్ వద్ద, బీజేపీ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి, జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రాజకీయాలు చేసే వారు చాలా మంది ఉన్నారు కానీ, సుపరిపాలన అందించే మహానుభావుల సంఖ్య చాల తక్కువ. సుపరిపాలన ప్రస్తావన వచ్చినప్పుడు మనకు ముందుగా గుర్తుకు వచ్చేది మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కీర్తి,భారత రాజకీయాల్లో ఎన్నటికీ మరువలేనిది. తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ అమర్నాథ్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ సి ఎస్ ఐ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు



**తూప్రాన్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లోని సి ఎస్ ఐ చర్చ్ లో బాల యేసు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు, మహిళలు, పురుషులు అద్భుతంగా పాటల ద్వారా బాలయేసును మహిమ పరిచినారు. ముఖ్యంగా లోక రక్షకుడు, పాపరహితుడు ఈ లోకంలో జన్మించియున్నాడు. ఈయన ద్వారా సమస్త మానవాళి పాపములు కడుగ బడతాయని, ఈయన భుజముల మీద రాజ్య భారము ఉండును, ఆచర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధాన కర్తయగు అధిపతి తెలుపుతూ మరణచ్ఛయగల దేశ నివాసులమీద వెలుగు ప్రకాశించును. ఈయనే సత్యము, మార్గము, జీవమని ప్రెస్ బీటర్ ఇన్చార్జి రేవ్. వసంత కుమార్ తెలిపారు. ఇందులో సంఘ సభ్యులు, విశ్వాసులు, మహిళలు, చిన్నారులు పాల్గొని విజయవంతం చేశారు.

## నాగులపల్లి చర్చిలో క్రిస్మస్ సంబరాలు



**తూప్రాన్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని నాగులపల్లి గ్రామంలోని ఒక ప్రైవేట్ చర్చిలో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ దేవదానంచే ఏసు జన్మదినాన్ని పురస్కరించుకొని యేసు లోక రక్షకుడని ఆయన ద్వారా పరలోక రాజ్యం ప్రాప్తిస్తుందని మానవాళి పాపములను బాపుటకు పుట్టియున్నడని విశ్వాసులకు తెలియపరచడం జరిగింది. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసుకుని చిన్నారులకు పంచి ఆనందం వ్యక్తపరిచారు.

## అక్షయ వివాహానికి చేయూత



**ముస్తాబాద్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబం బొమ్మ మల్లవ్వ కూతురు అక్షయ వివాహానికి గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వర్రావు, విద్యాసాగర్ రావు వ్యవసాయ మార్కెట్ పోతుగల్ మాజీ వైస్ చైర్మన్ కొమ్మట రాజమల్లు ద్వారా అక్షయ వివాహానికి పుస్తే,మట్టెలు,చీర అందించారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ తాడేపు జ్యోతి ఎల్లం బియ్యం అందించిన దాతలకు వివాహిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాడపు జ్యోతి ఎల్లం,రాజలింగం గౌడ్, మాధవరెడ్డి,సతీష్,బాబు, పోచయ్య, స్వామి, రమేష్, లింగం,దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏపూరికి నివాళులర్పించిన డా.జి.రవి



**ఇల్లందు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. రైతు సంఘ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఏపూరి బ్రహ్మం అనారోగ్యంతో మృతి చెందారు. వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించివారి కుటుంబ సభ్యులను ఓదార్చిన జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్.జి.రవి.వారితో పాటు పట్టణ కాంగ్రెస్ నాయకులు పసిక తిరుమల్.రవి తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు పాటిస్తే ప్రశాంత జీవితం: ఎమ్మెల్యే గాంధీ



**కూకట్ పల్లి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని క్రీస్తు బోధనలోని సారాంశం అని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ అన్నారు. క్రిస్మస్ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం సభ్యులు పాస్టర్ లు క్రిస్టియన్స్ సోదరుల మధ్య వివేకానంద నగర్ అయన నివాసంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి కేక్ కట్ చేసిమాట్లాడుతూ మానవ జీవితంలోని అశాంతిని, అజ్ఞానాన్ని తొలగించడానికి, సమాజాన్ని అంధకారం నుంచి వెలుగు దిశగా నడిపించడానికి మూరు?ల దురాగతాలను భరించి, అవమానాలను సహించి చివరికి సిలువనెక్కిన క్రీస్తు జన్మదినం అని, శత్రువును సైతం ప్రేమించమన్న యేసు బోధన శాంతి సమాజ స్థాపనకు ఉత్తమ మార్గం కరుణామయుడైన యేసు దీవెనలు మీ ఇంటిల్లిపాదికీ అందాలని కోరుతూ అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నీరుడి రాజు, మోజెస్,పి ఎల్ ప్రసాద్, రాహుల్ ప్రదీప్, తెల్ల హరికృష్ణ, భాస్కర్,బుల్లెట్ రవి,జాన్,గుడ్ల శీను, చంద్రయ్య, దేవ సహాయం, అర్జున్, ప్రకాష్,సురేష్,గిరి తదితరులు పాల్గొన్నారు.

# జాషువా సీయోను ప్రేయర్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

### జెజెడ్ పిహెచ్ పాస్టర్ మోహన్



**చంద్రగిరి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** పాకాల మండలం లోని గాదంకి జాషువా సీయోను ప్రేయర్ హాల్ చర్చి,సెయింట్ పాల్ చర్చి,ఆంటోనీస్, వివిధ చర్చులలో ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. అదేవిధంగా గాదంకి జె.జెడ్.పి.హెచ్ చర్చిలో పాస్టర్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి సేవా భారతి అధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం,ఆర్.డబ్ల్యు.యస్ జే.ఈ మాధవి, సి.ఎస్.ఐ పాస్టర్ ప్రేమ్ కుమార్,సి.ఐ.ఎఫ్ గోపాల్ యాదవ్, ముని గోపాల్ యాదవ్,హరికృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేసి,సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.ఈ సందర్భంగా గాదంకి జాషువా సీయోను ప్రేయర్ హాల్ చర్చి పాస్టర్ మోహన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చిని విద్యుత్ దీపాలతో అలంకరించామని అన్నారు. ఏసుక్రీస్తు ప్రభువు జననం గురించి తెలియజేసి, గీతాలాపనలు చేసామని అన్నారు. ప్రేమ,కరుణ,క్షమాగుణంలో యేసు క్రీస్తు వలే మాదిరిగా జీవించి మనలో ఉన్న భావీకరణను వ్యక్తీకరించాలని,క్రియ మూలంగా క్రీస్తు వలె జీవించాలని బోధించిన బోధనలు చేశారు.చిన్నపిల్లలు వివిధ వేషధారణలో అలరింపు చేసారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడి అరెస్ట్

### పాకాల సి.ఐ.మద్దయ్యాచారి



**చంద్రగిరి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ లో సిఐ మద్దయ్యాచారి మీడియా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల సి.ఐ మద్దయ్యాచారి మాట్లాడుతూ పాకాల టౌన్ లో జరుగుతున్న వరస దొంగతనాల చేదన కొరకు జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాలతో చంద్రగిరి డి.ఎస్.పి బేతపూడి ప్రసాద్ సూచనల మేరకు నిఘా వ్యవస్థను బలోపేత పరిచి ఏర్పాటు చేశామని అన్నారు. 24వ తేదీ మంగళవారం పాకాల రైల్వే స్టేషన్ ముందర అనుమానితుడిగా తిరుగుతుండగా విచారించి అరెస్టు చేయడమైనదని తెలిపారు. ఇతను సి.పి.శ్రీనివాసులు(41)అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తి అని తెలిపారు. చిత్తూరు, కదిరి,మదనపల్లిలో గత పది సంవత్సరాల నుండి తప్పించుకుని తిరుగుతున్న పాత నేరస్తుడని పేర్కొన్నారు. గతంలో ఇతను పై కడప,చిత్తూరు,తిరుపతి,అనంతపూర్ జిల్లాల పరిధి పోలీస్ స్టేషన్ లలో 20 కేసులు వరకు ఉన్నాయని తెలిపారు. పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతనిపై మూడు కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇతని వద్ద నుండి 117 గ్రాముల బంగారు ఆవరణములు, 40 వేల నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్ పంపించామని చెప్పారు. కరుడుగట్టిన నేరస్తుడిని చాకచక్యంగా హెడ్ కానిస్టేబుల్ విశ్వనాథ్, సోమశేఖర్,చలపతి,కానిస్టేబుల్ మునిశేఖర్ బాబు,విష్ణు ప్రసాద్ లు పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి,కులశేఖర్, సరస్వతి, గౌరీ శంకర్, తులసి, మహేష్,బుజ్జి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రైవేటీకరణ నిలిపి స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి



**శ్రీకాకుళం, డిసెంబరు 25 (నిఘా న్యూస్):** విద్యుత్ ప్రయివేటికరణ ఆపాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, ఎమ్.ఆదినారాయణమూర్తి డిమాండ్ చేసారు. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని పరిరక్షించాలని కోరుతూ, చండీఘర్ విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చండీఘర్ విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో విద్యుత్ సూపరింటెండెంటు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చండీఘర్ రాష్ట్ర డిస్కంను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థ అయిన విద్యుత్తులో ఏ మాత్రం అనుభవం లేని కలకత్తాకు చెందిన ఎమినెంట్ ఎలక్ట్రిసిటీ లిమిటెడ్ కు అమ్మడానికి చండీఘర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలందరిపై భారం పెరుగుతుంది. ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలి. బ్యాలెన్స్ పూర్తి కాగానే విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. పేదలకు అంధకారమే మిగులుతుందని అన్నారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా నాయకులు అల్లు. సత్యన్నారాయణ, కె.సూరయ్య, డి.సుధ, ఆర్.ప్రకాష్, పి.గోవర్ధనరావు, కె.కళ్యాణి,పి.లత నాయకులు ఎమ్.లలిత, వి.హేమలత, కె.సుజాత,ఎల్.ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారి వాజపేయి శత జయంతి వేడుకలు



**మేడ్చల్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పేయి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమరం మోహన్ రెడ్డి హాజరై వాజ్ పేయి శత జయంతి సందర్భంగా గ్రామ గ్రామాన జయంతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో ఘనంగా వారి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆజన్మ బ్రహ్మచారి వారి జీవితాన్ని భరతమాతకు అర్పించిన వారు ఆరు సంవత్సరాల కాలంలో అవినీతి రహిత పాలన అందించిన వారు ఎవరైనా ఉన్నారంటే వాజ్పేయి కార్గిల్ విజయం, విదేశాలతో సత్సంబాలు నెలకొల్పి లాహోర్ బస్సు యాత్రను ప్రారంభించి, గ్రామీణ సడక్ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో రోడ్లు వేయించిన ఘనత వాజ్పేయి అని తెలిపారు. వారి అడుగుజాడలలో మనమందరము నడవాలని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అమరం సరస్వతి, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, బూత్ అధ్యక్షులు కావేరి శ్రీధర్, సుంకు నవీన్, బట్టి కాడి విక్రమ్, బట్టి కాడి నవనీత, మలిగే శ్రీకాంత్, బాలే రావు అభిలాష్, సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, తప్పటి వినయ్,ఉద్దెమర్రి అరుణ్, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారంలో వాజ్ పేయి శత జయంతి వేడుకలు



**ఏటూరు నాగారం, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మండలం కేంద్రంలో భారత మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజపేయి శతజయంతిని బిజెపి మండల అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు వావిలాల జనార్ధన్, గడ్డం సత్యం ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఈక మహాలక్ష్మి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా గద్దల హరిబాబు మండల సీనియర్ నాయకులు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పలక గంగ పేయ్యల రాకేష్ యువ మోర్చా మండల అధ్యక్షులు ఆతుకూరి ప్రేమలత మహిళా మోర్చా మండల ఉపాధ్యక్షురాలు పలక మమత మహిళా మోర్చా మండల కార్యదర్శి రాధిక తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు హాజరైన మంత్రి సీతక్క



**ములుగు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రములోనీ ఓలి మిని స్ట్రీట్ చర్చి లో, లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్రమైన పండుగ సందర్భంగా ఏసుక్రీస్తు బోధనలైన స్వార్థ రహిత జీవనం, ప్రేమా, దయ, ఎదుటి వారిని క్షమించే గుణం, తమకు ఉన్న జ్ఞానాన్ని పంచుకోవడం ఇవి ఏసు బోధనలని, శాంతి సౌభ్రాతృత్వాన్ని పంచే క్రీస్తు బోధనలు యధాతథంగా ఎంత గొప్పగా ప్రచారంలోకి వస్తే ఈ ప్రపంచానికి అంత గొప్ప మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్ పాయ్ జయంతి ఉత్సవాలు



**వెంకటాపురం, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు) మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతిని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు డాక్టర్ శ్రేష్ట పండ్లు, బ్రెడ్స్ పేషెంట్లకు పంచడం జరిగింది. ఈ సందర్భంగా మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని నలుమూల ప్రపంచ దేశాలకు చూపిన వ్యక్తి వాజ్ పేయి అని కొనియాడారు. అంతేకాకుండా దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహా మేధావి, దేశాన్ని ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మరికాల మాజీ ఎంపిటిసి లక్ష్మీ శేఖర్,మండల ఉపాధ్యక్షులు చిత్తం ఈశ్వరరావు, బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోకిల శ్రీను, యువమోర్చా అధ్యక్షులు కిషన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అంకాల దుర్గా, జల్లి గంపల లక్ష్మీపతి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్ పేయ్ జయంతి వేడుకలు



**ముస్తాబాద్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని వివేకనంద విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ భారతదేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి జీవితాన్ని దేశం కోసమే అర్పించిన గొప్ప మహనీయుడు అటల్ బిహారీ వాజ్పేయని మండల అధ్యక్షుడు మెరుగు అంజగౌడ్, మండల నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాదా నరేష్, సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు చిగురు వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు ఎదునూరు గోపి,తిరుపతి, కోల కృష్ణ, చీకోటి మహేష్, జిల్లెళ్ల మల్లేశం, ఓరుగంటి సత్యం దీటి సత్తయ్య, మీసా శంకర్, మీసా స్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మను ధర్మాన్ని తగల బెట్టిన అంబెడ్కర్ వాదులు

### హాజరైన ఆర్.పి.ఐ (అంబెడ్కర్) రాష్ట్ర అధ్యక్షులు డా.పిట్టా వర ప్రసాద్



**కాకినాడ, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మానవత్యం కానరాని, అసమానతలను, కుల అంతరాలకు ఆద్యమైన మనుధర్మాన్ని 1927 డిసెంబర్ 25న డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ బహిరంగ తగలబెట్టారు. అప్పట్నుంచి అంబేద్కర్ వాదులు ఆ పరంపరను కొనసాగిస్తున్నారు. కాకినాడ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ వాదులు మనుధర్మ శాస్త్రాన్ని తగలబెట్టారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశించిన రీతిలో ఈ దేశంలో కులవివక్షతఅంటరానితనంఅసమానతలుపూర్తిగా రూపుమాసిపోలేదన్నారు. రూపాలు మార్చుకొని వివక్ష ఇంకా కొనసాగడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పక్షిని గరుత్మంతుడిగా, పాముని నాగదేవతగా, పందిని వరాహమూర్తిగా ఆరాధించే ఈ జనం మనిషిని మనిషిగా చూడకపోవడం దురదృష్టకరం అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి భారత రాజ్యాంగాన్ని ప్రక్కన పెట్టి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే మొన్న అమిత్ షా పార్లమెంట్లో బాబాసాహెబ్ అంబేద్కర్ పైచేసిన వ్యాఖ్యలు నిదర్శనం.

# వరంగల్ లో వాజ్ పేయి జయంతి వేడుకలు

- ప్రజాస్వామ్య విలువలకు నిలువెత్తు రూపం,దేశ ప్రజలతో కీర్తింపబడ్డ మహానేత
- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్




**వరంగల్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా ధర్మారం పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా భారతరత్న అటల్ బిహారి వాజపేయి శత జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ త్యాగమూర్తి అటల్ బిహారీ వాజ్‌పేయి దేశం కోసమే పుట్టిన మహానుభావులు ఎందరో అటువంటి వారిలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ని ప్రముఖంగా చెప్పుకోవచ్చు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఎన్నికైతేనే వందలు వేలకోట్ల ఆస్తులను సంపాదించే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజులలో మూడుసార్లు ఈ దేశానికి ప్రధానమంత్రిగా పని చేసినప్పటికీ చరమాంకంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహంలోనే తనువు చాలించిన వాజ్‌పేయి గురించి ఏమని చెప్పాలి. అందుకేనేమో ఆయన భారతరత్నగా మనందరి గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని చవిచూసిన వాజ్‌పేయి దేశమే జీవితం అనుకొని బ్రహ్మచారిగానే మిగిలి పోయారు. హిందీ, సంస్కృతం, ఆంగ్ల భాషలలో ప్రావీణ్యం సంపాదించిన ఆయన పాత్రికేయునిగా పని చేస్తూనే రాజకీయాలలో చురుకుగా పాల్గొనేవారు. ఆయన నిర్వర్తించిన పదవులు అనేకం.జనతా ప్రభుత్వంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా తన ప్రతిభను చాటుకున్నారు. పార్లమెంటేరియన్ గా ఆయన సుదీర్ఘంగా పని చేశారు. బిజెపీ అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రిగా ఆయన హయాంలో మన దేశం ఎన్నో విజయాలను చవిచూసింది. రాజస్థాన్ ఎడారిలో అణుపరీక్షలు జరిపి భారతదేశాన్ని అణ్వాస్త్ర దేశంగా నిలిపింది ఆయనే. ప్రైవేటు రంగాన్ని పటిష్టపరచటం, దేశంలో అన్ని ప్రాంతాలను కలుపుతూ రోడ్డు రవాణా వ్యవస్థను విస్తరించటం ఆయన సాధించిన విజయాలే. ప్రత్యర్థులు సైతం మెచ్చుకునే ఆయన వాగ్దాటి పార్లమెంటును అబ్బురపరిచేది. విలక్షణమైన ఆయన కవితా ఝరి పామరులను సైతం ఆకట్టుకునేది. ఇంతటి అరుదైన నాయకుడి జయంతి సందర్భాన ఆ మహా నాయకుని జయంతి ని పురస్కరించుకొని ఆ మహానీయుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించారు. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా నాయకులు, హాస్పిటల్ సిబ్బంది తో కలిసి ఎంజీఎం లో మెడికల్ వార్డు రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆర్టీవో జంక్షన్ లో భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి వాజ్ పేయి చిత్రపటానికి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. 33వ డివిజన్ లో రాష్ట్ర,జిల్లా బిజెపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, శతజయంతి ఉత్సవాల కో- కన్వీనర్ బన్న ప్రభాకర్, గోకే వెంకటేష్, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, పెద్ది నవీన్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ళ భరత్ వీర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, డివిజన్ అధ్యక్షులు గోదాసి అశ్విన్, జిల్లా బిజెపి నాయకులు గాడిపెల్లి రాజేశ్వరరావు, గట్టిగొప్పుల రాంబాబు, ముంద్రాతి వెంకటేశ్వర్లు శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, సతీష్, సంగీత్, రామారావు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలను ఆదర్శంగా తీసుకోవాలి

### గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య



**అంబర్ పేట, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ఏసుక్రీస్తు బోధనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ లావణ్య గౌడ్ అన్నారు. గోల్నాక అన్నపూర్ణ నగర్ బేతల్ గాస్పెల్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమను కలిగి ఉండటం, ప్రజలతో తమ సంతోషాలను పంచుకోవడమే క్రిస్మస్ అన్నారు. లోక రక్షకుడు, కరుణామయుడు అయిన క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికి మార్గదర్శకం. అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే ఏసుక్రీస్తు బోధనల సారాంశం అని పేర్కొన్నారు. ప్రేమ, శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చని ఏసుక్రీస్తు ఆచరించి చూపారని తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు కార్పొరేటర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ లు డాక్టర్ రెవరెండ్ సుధాకర్,జెచారియా, సోల్, జయరాజు జోసెఫ్ వర కుమార్, రత్నం, ప్రకాష్, కిరణ్ పాల్, చెర్రీ, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ క్రీస్తు దీవెనలు లభించాలి



**ఇల్లందు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇల్లందు పట్టణం లో సిఎస్ఐ బస్తి ఫాస్టర్ ఎలీశా బాబు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో, పలు చర్చిలలో నిర్వహించిన ప్రార్థనలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పాస్టర్ లు ఆశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. నియోజకవర్గం లోని అన్ని చర్చిలను అందంగా అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించాలన్నారు. అందరి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి మండల రాము బొల్లా సూర్యం పాయం కృష్ణ ప్రసాద్ ఉల్లింగ సతీష్ చిల్లా శ్రీనివాస్ ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ వేడుకల్లో కార్పొరేటర్ దంపతులు



**రామంతపూర్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** రామంతాపూర్ చర్చి కాలనీ లోని లూర్దు మాత చర్చిలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ క్రిస్టమస్ పండగ అంటే ప్రేమను పంచే పండగ అని అన్నారు.మానవ సంబంధాలు కొరవడుతున్న ప్రేమను, క్షమాపణ గుణంతో తిరిగి భూమిపై పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ దినేష్ శవ్రి ఫ్రాన్సిస్, సుధాకర్ పోలిశెట్టి, బొక్క సురేష్ రత్న రెడ్డి, ఏం.భాస్కర్, డేవిడ్ సతీష్ రోజ్ మేరీ, వినయ్ పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో వాజపేయి జన్మదిన వేడుకలు



**మల్లాపూర్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజపేయి జన్మదిన వేడుక మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. బుధవారం నెహ్రూ నగర్ కేబుల్ చౌరస్తాలో స్థానిక నాయకులు చిట్టెవార్,రవిగంగాధర్,టీ .నర్సింహ,నల్ల రాంచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ బిజెపి సీనియర్ నాయకులు కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజల కోసమే జీవించి ప్రజల కోసమే ఉన్నంతకాలం పనిచేసిన ఆయన ఏమీ ఆశించకుండా జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు, రవీంద్ర సాగర్, నిర్మల, నాగేష్,లింగం నర్సింహా రెడ్డి, రాజ్ కిరణ్ పాల్గొన్నారు.

# తెలంగాణలో తెదేపాకి ఆదరణ

### సభ్యత్వ కార్యక్రమంలో రామన్ గౌడ్



**పెబ్బేరు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ 22 సంవత్సరాల నుండి అధికారంలో లేకపోయినా ప్రజల నుండి తెలుగుదేశం పార్టీకి ఆదరణ తగ్గలేదని తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ అన్నారు. రానున్న రోజుల్లో తప్పకుండా అధికారంలోకి వచ్చిప్రజలకి సంక్షేమ పథకాలను తెలుగుదేశం పార్టీ అందిస్తుంది అని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయల భీమా వస్తుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పన,ఎన్టీఆర్ ట్రస్ట్ ఎడ్యుకేషన్ తరుపున నాణ్యమైన విద్యను అందించేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోంది అన్నారు. బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం కంచిరాపల్లి, తోమాలపల్లి, ఏటిగడ్డ శాఖపురం గ్రామాలలో నిర్వహించడం భారీగా సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది, ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం అని తెలంగాణలో అధికారంలోకి రావాలని ఉత్సాహంగా సభ్యత్వాలు తీసుకున్నారు. సభ్యత్వాలు తీసుకొని తద్వారా పార్టీని బలోపేతం చేయాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కలిసి విజయం సాధించాలని కోరారు. నిర్మాణాత్మక ప్రతి పక్షంగా పనిచేయాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,అభిమానులు సానుభూతిపరులకు, తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి మన తెలుగుదేశం పార్టీ పునర్వైభవమే కార్యాచరణగా అనునిత్యం శ్రమిస్తూ, నిబద్ధత గల కార్యకర్తలను కార్యోన్ముఖులను చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా పోరాడుతుంది. తెలంగాణ సమాజం రాజకీయంగా చైతన్యవంతమవడానికి దోహదం చేసి, శాంతిభద్రతలు నెలకొల్పి, అభివృద్ధి అక్షయపాత్ర సృష్టించిన మన తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞత తెలుపుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందామని రామన్ గౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో పెబ్బేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజు, తెలుగు బీసన్న తదితరులు పాలొన్నారు.

## ఏసు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**మౌలాలి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చర్చ్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లురీ అంజయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, పాస్టర్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రగతి కోసం నిరంతరం తపించిన మహోన్నత వ్యక్తి

### మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**అంబర్ పేట, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** దేశప్రగతి కోసం నిరంతరం తపించిన వ్యక్తి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు. నవభారత నిర్మాణానికి ఆయన బాటలు వేశారని పేర్కొన్నారు.అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ లో బుధవారం కిషన్ రెడ్డి రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ దివంగత వాజ్ పేయి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగతిని సాధించిందన్నారు. ఐటీ, టెలికం, కమ్యూనికేషన్ రంగాల్లో దేశం గొప్ప పురోగతి సాధించేందుకు ఆయన విశేషంగా కృషిచేశారు. స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు ద్వారా దేశ రూపురేఖలు మార్చారని,ఆయన దూరదృష్టితో దేశం వికసిత భారత్ దిశగా ముందడుగు వేస్తోందని తెలిపారు. పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి అన్నారు. రాజకీయాల్లో గొప్ప విలువలు నెలకొల్పిన వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ఆయన ఆశయసాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మండల పూజ



**అంబర్ పేట, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ గురువాయూర్ శ్రీకృష్ణ మందిరంలో అయ్యప్ప స్వామి వారి మండల పూజ కార్యక్రమాన్ని బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పడిపూజ కార్యక్రమం జరిగింది. ఈ పూజాది కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో గురువాయూర్ శ్రీకృష్ణ మందిరం ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు, కార్యదర్శి అఖిలన్, గురు స్వాములు శేఖర్ రెడ్డి, జల్లి యాదగిరి, రాఘవ, పులి శ్రీధర్ గౌడ్, మురుగన్, తిరుపతి గుప్తా, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అజాత శత్రువు అటల్ బిహారీ వాజపేయి



### బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం

**తాండూరు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అజాతశత్రువు అని, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే వారి సేవలను వినియోగించుకున్నదని తాండూరు పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశం వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు అటల్ బిహారీ వాజపేయి సేవలను కొనియాడారు. స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వాక్చాతుర్యాన్ని ప్రపంచమే ఇష్టపడేదని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం పాటుపడేవారని తెలిపారు. వారు ఎన్నో పురస్కారాలు అందుకున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గాజుల శాంత్ కుమార్, బాలి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపి మందా జగన్నాథంని పరామర్శించిన రావుల



**పెబ్బేరు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** నాగర్ కర్నూలు మాజీ ఎంపి.డాక్టర్ మందా జగన్నాథం అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ శాసనసభ్యులు వనపర్తి నియోజకవర్గం రావుల చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఆయనను పరామర్శించి వారి ఆరోగ్యం గూర్చి వాకబు చేశారు. వారి కుటుంబసభ్యులు తమ్ముడు మాజీ ఎంపిపి.వేంకట్ కుమార్, కుమారుడు శ్రీనాథ్ కూతురు పల్లవి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యులతోమాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# ఏసు బోధనలను ఆచరించాలి

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి



**తాండూరు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ఏసుప్రభు మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి, జీవనం కొనసాగించాలని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. తాండూరు పట్టణ కేంద్రంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి తో పాటు తదితర చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రియమైన క్రిస్మస్ పండుగను క్రైస్తవ సహోదరులు, సోదరీమణులు ఆనందోత్సవాలలో వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డిస్టిక్ సూపరింటెండెంట్ కే.జనార్ధన్ ప్రార్థనలో పాల్గొన్న వారందరికీ శుభం గలుగు గాక అని దీవెనలు అందించారు. ఏసుప్రభు అందరికీ రక్షకుడు అని, ఏసుప్రభు శాంతి దూత అని, అభివర్ణించారు. ఏసుప్రభు క్షమాగుణం కలవాడు అని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని పాస్టర్ల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గ క్రైస్తవ మైనార్టీ అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**విశాఖపట్నం, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** విశాఖలోని లలిత నగర్ లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. జాన్ వెస్లీ కార్యాలయంలో బుధవారం క్రిస్మస్ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ ని కట్ చేసి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నా జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతి గర్వించదగిన నేత అటల్ బిహారీ వాజ్‌పేయి

### రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు



**బాలాపూర్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** దేశంలో నైతిక విలువలకు కట్టుబడి రాజకీయాలు చేసిన, దేశం గర్వించదగ్గ నాయకుడు మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజపేయి అని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజ్‌పేయి దేశ రాజకీయాల్లో నైతిక విలువలకు పట్టం కట్టిన గొప్ప నాయకుడిని, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారని, ప్రధానిగా సైనిక శక్తిని, రక్షణ రంగాన్ని ఎంతగానో బలోపేతం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా రోడ్ల అనుసంధానంతో దేశం అభివృద్ధి చెందుతుందని గ్రహించి ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ పెంచారన్నారు. జాతీయ రహదారుల రూపకల్పనలో తన ముద్ర మరువలేనిదని అన్నారు. వాజ్‌పేయి తన జీవితాన్ని జాతీయ భావ సిద్ధాంతానికి అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, సాగర్ బ్యాంక్ డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, గిరిరాజు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, ఏనుగు మోహన్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, మర్రి అంజిరెడ్డి, జనీగే రమేష్ యాదవ్, ఏనుగు సుధాకర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్, పెద్దయ్య ముదిరాజ్, నర్సింగ్ యాదవ్, తోట శ్రీకాంత్ రెడ్డి, యాతం వెంకటేష్, లాలం కొండల్ యాదవ్, శ్రీశైలం యాదవ్, కృష్ణ, ఏనుగు రాజిరెడ్డి, సామ రఘు, కందాడి మల్లారెడ్డి, వంక ప్రభాకర్, బీజేవైఎం జిల్లా నాయకులు సాయి సంతోష్, ప్రణీత్ ముదిరాజ్, శ్రీకాంత్, వంశీ, విజయ్, నాయిని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నగదు సాయం



**సిద్దిపేట, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక గ్రామానికి చెందిన జంజిరపు దుర్గయ్య మరణిం ఆలస్యంగా తెలుసుకున్న, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ ఆపార్టీ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ కార్యదర్శి ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనీల్ రెడ్డిలతో కలసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ దుర్గయ్య మరణం కుటుంబానికి తీరనిలోటని ఇది అత్యంత బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఐ ఎన్ టి యూ సి ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, కార్యదర్శి కొమ్ము బాను చందు, వార్డ్ మెంబర్ జంజిరపు నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే శిక్షణను ప్రారంభించిన కార్పొరేటర్



**నల్లకుంట, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా నల్లకుంట డివిజన్ లోని శ్రీవిద్య బుక్ షాప్ వద్ద కరాటే మాస్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సూపర్ పవర్ టైక్వాండో ఆకాడమీ లో ఆధ్వర్యంలో పదవ విద్యార్థులకు కరాటే లో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణతరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మ రక్షణ కోసం విద్యార్థులు కరాటేలో శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు మధుసూదన్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సంజన, సోమ్దాస్, రాఘవ, సంధ్య, వెంకటస్వామి, కార్తీక్ గౌడ్, నాగేందర్ కుమార్, నిలయ, తదితరులు పాల్గొన్నారు.

## ఏసుప్రభు దీవెనలతో సుఖమయమైన జీవితం




**తాండూరు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ఏసుప్రభు దీవెనలు ప్రజలందరికీ ఉంటాయని తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని రాజీవ్ కాలనీలోని నజరేతు చర్చిలో చర్చి ఫాదర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ చీఫ్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి నజరేతు చర్చికి సందర్శించి చర్చి పాస్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిరుపేద ప్రజలకు క్రిస్మస్ కానుకలు అందించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఏసుప్రభు ప్రార్థనలో పాల్గొన్న వారందరికీ పాస్టర్ అశోక్ కుమార్ దీవెనలు అందించారు.

## చౌటుప్పల్లో వాజపేయి జయంతి ఉత్సవాలు



**చౌటుప్పల్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలో మండల శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది. అనంతరం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. వర్తమాన రాజకీయాలకు దిశా నిర్దేశం చేసిన వాజ్ పేయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగుని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశా యాదవ్, ముత్యాల భూపాలరెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, ఉడుగు వెంకటేశం గౌడ్, ఆలె చిరంజీవి, అశోక్, కట్ట కృష్ణ, దిండు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాచేపల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు




**నిజాంపేట్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చి బాచేపల్లి గ్రామంలో చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షెట్కార్, యువనేత సాగర్. ఈ సందర్భంగా రాకేష్ షెట్కార్,సాగర్ షెట్కార్ కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదర,సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.. వారు మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని, ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని వారు అన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఏసు ప్రభువు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, మాజీ ఎంపీపీ మాలేషం, నర్సింలు, శ్రీను నాయక్, సిమన్, సతీష్ నారాయణఖేడ్ మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫి రహిమాన్ మాజీ సర్పంచ్ గోపాల్, మధు,పండు చారి, శ్రీనివాస్, భరత్ పటేల్, భూపాల్ తదితరులు కలరు.

# వాజపేయి జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకం




**ధర్మపురి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.నంది మేడారం గురుకుల బాలుర కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచ పోటీలు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ రావు,యువతరం యూత్ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ అటల్ బిహారి వాజపేయి బహుముఖ ప్రజ్ఞాశాలి దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు మార్గ నిర్దేశం చేసిన నాయకుడు దేశం కోసం సర్వత్ర త్యాగం చేసిన అతని జీవితం విద్యార్థులకు మార్గదర్శనీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వ్యవస్థాపకులు రేషవేణి మహేష్,ఉపాధ్యక్షులు రిషి, రాకేష్, ఇర్ఫాన్, మహేష్ కుమార్ పాల్గొన్నారు.

# సన్ రైజ్ ట్రస్టు సేవలు చిరస్మరణీయం



**ఘట్ కేసర్ రూరల్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** సన్ రైజ్ ఛారిటబుల్ ట్రస్టు సేవలు చిరస్మరణీయం అని తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.నర్సింహ్మారావు, ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని యాదవ్ లు కొనియాడారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ లోని కమ్యూనిటీ హాలులో సీనియర్ హెూమియో కన్సల్టెంట్ డాక్టర్ మాణిక్ ప్రభు సహకారంతో సన్ రైజ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా హెూమియో వైద్య శిబిరం జరిగింది. పేద ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు గాను ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవలు గర్వనీయమన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించటంతో పాటు ప్రభుత్వ పాఠశాలల లోని విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, షూస్ లను పంపిణీ చేయటం అభినందించదగిన విషయమన్నారు. దాతలు ముందుకు వచ్చి ట్రస్టుకు ఆర్థిక సహాయాన్ని అందించి పేదలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ తన వంతు ఆర్థిక సహాయంగా రూ.5 వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా రోగులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ట్రస్టు అధ్యక్షుడు వై. సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి మోపర్తి శ్రీకాంత్, సభ్యులు బత్తిని సోమయ్య, వీరారెడ్డి, బంగారు బాబు, దేవానంద్, అయిలయ్య స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత ముందడుగు వేయాలి





### స్ట్రెయిట్ టూ యువర్ డోర్..
### ఆన్ లైన్ బిజినెస్ ను ప్రారంభించిన యువకులు

**మల్కాజిగిరి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ఉద్యోగం కోసం నిరీక్షించకుండా మనమే స్వయంగా ఉపాధి రంగాలను ఎంచుకోవాలనే మంచి ఆలోచనలతో మల్కాజిగిరి లోని యువకులు ఎంచుకున్నారు. మల్కాజిగిరి కి చెందిన జి సాయిత్ ఆధ్వర్యంలో అతని ఫ్రెండ్స్ కలిసి మీటు ఫ్రెష్ మీట్ ఫేవరెట్ లోకల్ స్టోర్, స్ట్రెయిట్ టూ యువర్ డోర్ అనే కాన్సెప్ట్ తో ఆన్ లైన్ లో ఎగ్స్, ఫ్రెష్ చికెన్ ను ఆన్ లైన్ లో బుక్ చేసిన వెంటనే డోర్ డెలివరీ చార్జి లేకుండా, ఓన్లీ మార్కెట్ రేటు తోనే కస్టమర్లకు అందించాలనే సరికొత్త ఆలోచనతో ఆన్ లైన్ బిజినెస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయి త్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు రకరకాల పనులతో బిజీ షెడ్యూల్స్ తో ఉండడంవల్ల, ఈజీగా ఆన్ లైన్ లో ఆర్డర్ చెయ్, కొద్ది నిమిషాల్లోనే ఎగ్స్, చికెన్ డెలివరీ నీ అందుకోండి అనే ఆలోచనతో మీటు అనే ఆన్ లైన్ ను తామే ఏర్పాటు చేసుకొని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన, ఫ్రెష్ చికెన్ ను ప్రజలకు అందించాలనే దృక్పథంతో మల్కాజిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాప్ స్టోర్, గూగుల్ ద్వారా స్కాన్ చేసి మీటు నుండి మల్కాజిగిరి లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఫ్రెష్ చికెన్ ను ఆర్డర్ చేసుకుంటే, డోర్ డెలివరీకి ఎలాంటి అమౌంటు లేకుండా చికెన్ ను కస్టమర్లకు అందించడం జరుగుతుందని, తెలిపారు.

# ఘనంగా యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు

### జిహెచ్ఎంసి కార్మికులకు దుస్తులు పంపిణీ



**ఉప్పల్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ గాంధీనగర్ జెరుషలేము ప్రేయర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రపంచ చరిత్రలో యుగ పురుషుడుగా యేసుక్రీస్తు జననంతో కాలమానం ప్రారంభం అయినందున "క్రీస్తు పూర్వం – క్రీస్తు శకం" మొదలై నేటికీ 2024 పూర్తయి బుధవారం 20024 జయంతి వేడుకలు, క్రిస్మస్ పండుగగా ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ అని క్రైస్తవ దర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుషలేము మత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా జి ఎచ్ ఎం సి కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ పి. జాన్, క్రైస్తవ దర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుషలేము మత్తయ్య, జోస్పిన్, ఏనోషు బాబు, ఎబ్బేజ్, హెప్సిభ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో జట్టుకు ఎంపికైన ఆనందవర్ధన్



**లోకేశ్వరం, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన ఆనందవర్ధన్ ఖోఖోలో రాణిస్తూ ప్రశం సలు అందుకుంటున్నాడు. నిర్మల్లోని ఓ ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుకునే ఆనందవర్ధన్ గత నెలలో ఉట్నూరులో నిర్వహించిన జోనల్ స్థాయి ఖోఖో పోటీల్లో నిర్మల్ జిల్లా జట్టు తరపున పాల్గొని మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. అదే నెలలో వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో వీరి జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఇటీవల ట్రస్మా ఆధ్వర్యంలో నిర్మల్లో నిర్వహించిన పోటీ ల్లోనూ ఆనందవర్ధన్ నాయకత్వంలోని పాఠ శాల జట్టు విజేతగా నిలవడంలో ఆయన కీల కపాత్ర పోషించాడు. జిల్లా స్థాయి సీఎం కప్ ఖోఖో పోటీల్లోనూ రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణ తెలిపారు.

## క్రీస్తు బోధనలను ఆచరించాలి



**ఘట్ కేసర్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ఏసు క్రీస్తు ప్రభువు బోధనలను ఆలకించిన ప్రతి ఒక్కరికి పూల పాటే నని ఘట్ కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ లోని చర్చీలలో దార్ల విజయ్ ఎలిజిబెత్ ప్రేమహస్తం ప్రార్ధన మందిరం, నాతరి రిబికా సురేష్ బేరిత్ ప్రార్ధన మందిరం లలో బుధవారం జరిగిన క్రీస్మస్ వేడుకలలో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు పంపిణీ చేసిన దుస్తులను ఆమె చేతుల మీదుగా అందజేశారు. చేసిన పాపాలను అదే జన్మలో ప్రాయశ్చిత్తం చేసుకుని పుణ్య మార్గాన్ని ఆచరించాలని బోధించిన దేవుడు ఏసు ప్రభువు అన్నారు. ఈ సందర్భంగా చర్చీలలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. యేసుక్రీస్తు కీర్తనలను ఆలపిస్తు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమాలలో క్రైస్తవ మతస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వాజపేయి శత జయంతి వేడుకలు



**బాలాపూర్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో కార్పొరేషన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కొత్త రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన దేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కోలన్ శంకరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాజపేయ్ చిత్రపటానికి పూల మాల వేసి పండ్లు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన నేత అటల్ బిహారీ వాజ్ పేయ్ అని, నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేసి ఆదర్శంగా నిలిచిన నేత అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఇంద్రావత్ రవినాయక్ జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, బిజెపి నేతలు విజయకుమార్, రాఘవేందర్ గౌడ్ భూషణం రవీందరగౌడ్, అనిల్ లత, ప్రభాకర్, రమేష్, కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంకొండలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**బెల్లంకొండ, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** క్రిస్మస్ సందర్భంగా మండలంలోని పలు ప్రాంతాల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే చర్చిలకు క్రైస్తవులు తరలివచ్చి ప్రార్ధనలు నిర్వహించారు.లోక రక్షకుడు ఏసుక్రీస్తు బోధనలను క్రైస్తవ మత పెద్దలు వివరించారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చిలను సుందరంగా అలంకరించారు. మండల కేంద్రంలోని ఆర్సిఎం చర్చిలో ఫాదర్ పీటర్ విజయ్ పాల్ పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఉపదేశి దుర్గి ప్రసాద్ రావు సంఘం పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**పలమనేరు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** పలమనేరులో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పలమనేరు పట్టణంలో జరిగిన వేడుకలలో పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పలుచోట్ల పాల్గొన్నారు. పట్టణంలోని ఏటీఎమ్ సర్కిల్ లోని సీఎస్ఐ చర్చి, గుడియాత్తం రోడ్డులోని నూతన సీఎస్ఐ చర్చ్ మరియు శ్రీనగర్ కాలనీలోని క్రిస్టియన్ అసెంబ్లీ చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ ప్రార్థనలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సీఎస్ఐ చర్చి నందు మొక్కలను నాటారు. క్రిస్టియన్ అసెంబ్లీలో పేదలకు బెడ్ షీట్లను పంపిణీ చేశారు. క్రీస్తు చూపిన శాంతి మార్గంలో అందరూ




నడుచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తదనంతరం పలమనేరు మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు దివంగత ఎలిజర్ కుటుంబంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. చివరగా మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ సునీత నాగరాజు స్వగృహం, మాజీ పంచాయతీ వైస్ చైర్మన్ స్వర్ణకుమారి గృహంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,వి. కోట మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, రాంబాబు, గంగవరం పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, యువత అధ్యక్షులు గిరిధర్ గోపాల్, పట్టణ నాయకులు ఆర్.బిసి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్,ఖాజా పీర్, మదన్, శ్రీధర్, కిరణ్, బీ.ఆర్.సి కుమార్, కోటి, చిన్నీ,సుబ్బు, భాస్కర్, శీను, సుధాకర్,సురేష్, అబ్దుల్లా,మురళీ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



**తిరుపతి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** తిరుపతి రూరల్ మండలం తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాలకు చెందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్యం, ఇతర సమస్యలతో బాధపడుతున్న బాధితులు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం కోరడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చూసుకున్న భాదితుల వివరాల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లిన స్థానిక ఎమ్మెల్యే నాని తక్షణమే ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని.

## దేవాలయ షెడ్డు నిర్మాణానికి లక్ష విరాళం



**నారాయణపేట, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని బికెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలకృష్ణారెడ్డి శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర శబరి పీఠం ఊట్కూర్ అయ్యప్ప దేవాలయం షెడ్డు నిర్మాణానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయని మేకల భగవంతు గురు స్వామికి అందించారు. ఈ సందర్భంగా మక్తల్ మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయం దగ్గర నిర్మిస్తున్న షెడ్యూనిర్మానానికి తనే స్వయంగా వచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ బికెఆర్ ఫౌండేషన్ దేవాలయ నిర్మాణంలో కూడా భాగస్వామ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యగ్నేశ్వర్ రెడ్డి, మక్తల్ మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, పూజ శివు, గురు స్వాములు రఘువీర్,శెట్టి వెంకటేష్, ముద్దం రాము,భానుచందర్, తదితరులు ఉన్నారు.

## మీ పేట హౌజింగ్ బోర్డులో అయ్యప్ప పడిపూజ



**మౌలాలి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల కైలాసగిరి అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలపాక అంజయ్య ఉదయ్ కిరణ్ స్వామి అనిల్ గుప్తా సమ్మయ్య,యాకయ్య,వెంకట్ హర్ష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని కోరిక తీర్చిన మంత్రి పొంగులేటి

### వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని అభిమానికి ఆశీర్వాదం



**ఖమ్మం, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే కాదు అభిమానుల కోరికలనూ తీర్చడంలో పొంగులేటికి సాటి ఎవరూ లేరని మరోమారు నిరూపించుకున్నారు. ఖమ్మం నగరంలోని శ్రీరామ్ నగర్ కు చెందిన ఉల్లి సాయి భార్గవ్ అనే యువకుడు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీరాభిమాని. ఈ నెల 22న మధిర లో జరిగిన తన వివాహానికి,25న ఖమ్మంలోని కందగట్ల ఫంక్షన్ హాల్లో జరిగే వివాహ రిసెప్షన్ వేడుకకు మంత్రికి ఆహ్వానం అందించాడు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలో జరిగే ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి వేంసూర్ కు రాత్రి 11.30గంటలకు రావాల్సి ఉండగా క్యాంప్ కార్యాలయ సిబ్బంది ద్వారా సాయి భార్గవ్ కోరికను తెలుసుకున్న మంత్రి పొంగులేటి వివాహ వేడుకకు హాజరయ్యేందుకు హైదరాబాద్ లో తన షెడ్యూల్ ని రెండు గంటల ముందుగానే ముగించుకుని ఖమ్మంలో జరిగిన సాయి భార్గవ్ రిసెప్షన్ లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

# తాటి తోపులో ఘనంగా క్రిస్మస్ సంబరాలు




## పేదలకు బట్టలు, అన్నదానం చేసిన డాక్టర్ వేదనాయగం

**తిరుపతి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని తిరుపతి రూరల్ మండలం తాటితోపు లోని ఆంగ్లికన్ చర్చ్ ఆఫ్ ఇండియా సంఘంలో బుధవారం క్రిస్మస్ సంబరాలు డాక్టర్ వేదనాయగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆంగ్లం చర్చ్ ఆఫ్ ఇండియా లో మాడివేటర్ జాన్ సత్య కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ వర్తమానం ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపులను రక్షించుటకు ప్రభువైన ఏసుక్రీస్తు లోకానికి వచ్చి ఉన్నాడని యేసయ్య జననం లోకంలో ఉన్న ప్రతి ప్రజలకు సంతోషకరమైన సువార్త మానమని తెలిపారు. ప్రియమైన యేసుక్రీస్తు లోకంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రేమిస్తున్నాడని చెప్పారు ప్రతి ఒక్కరికి తోడుగా ఏసుక్రీస్తు ఉంటున్నాడని, ప్రతి ప్రార్థనకు జవాబు ఇస్తున్నారని తెలిపారు. అనంతరం డాక్టర్ వేదనాయగం మాట్లాడుతూ ఏసుక్రీస్తు చెప్పిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ప్రతి ఒక్కరు శాంతి సమాధానంలో జీవించాలని దేశపు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని కోరారు. 1000 మంది పేదలకు బట్టలు, అన్నదానం చేసిన డాక్టర్ వేద నాయగం, క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఆంగ్లికన్ చర్చ్ ఆఫ్ ఇండియా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ వేద నాయగం చేతుల మీదుగా సుమారు1000 మంది పేదలకు అన్నదానం చేశారు. మహిళలకు చీరలు జాకెట్లతో పాటు పురుషులకు ప్యాంటు షర్టులను పంపిణీ చేశారు. ఈ క్రిస్మస్ సంబరాలలో బిషప్ రాబర్ట్, రేవరండ్ హేమంత్, రెవరెండ్ దేవానంద్ పాల్గొన్నారు. ఇంతకుముందు దేవకృషి దేవుని ఆరాధన చేసి మహిమ పరిచారు. సందర్భంగా భారీ క్రిస్మస్ ఏర్పాటు చేసి కట్ చేసి అక్కడికి వచ్చిన వారందరికీ పంచిపెట్టి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేశ భద్రతకు అణు కవచం తొడిగిన మహోన్నత వ్యక్తి



- మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన బీజేపీ మండల అధ్యక్షుడు

**అశ్వారావుపేట, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి పురస్కరించుకొని డిసెంబర్ 25న యావత్ భారతదేశం సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటోన్న వేళ అశ్వారావుపేట పట్టణంలో బీజేపీ మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న కాలంలో తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాల వల్ల నేడు ఆయన్ని దేశం ఆప్యాయంగా గుర్తు చేసుకుంటుందని బండారు చంద్రశేఖర్ అన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో అతికొద్ది మంది రాజనీతిజ్ఞుల్లో అటల్ జీ ముందు వరసలో ఉంటారని,రాజకీయ ప్రత్యర్థులు కూడా ఏనాడూ వేలెత్తి చూపనంతటి గొప్ప వ్యక్తిత్వానికి చిరునామా వాజపేయిదని చంద్రశేఖర్ గుర్తుచేశారు. వ్యక్తి గతంగా అత్యంత సున్నిత మనస్కుడైన ఓ కవిగా,భగ్న హృదయుడైన విఫల ప్రేమికుడిగా ఉన్నప్పటికీ దేశ భద్రతకు అణు కవచం తొడిగి, భారత దేశ ప్రగతి ప్రస్థానంపై చెరగని రీతిలో శాశ్వత ముద్ర వేసిన అరుదైన దార్శనికుడని చంద్రశేఖర్ కొనియాడారు. కార్యక్రమానంతరం స్థానిక అమ్మ సేవా సదనంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దాల దేవి, ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి అరవింద్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళం మణికంఠ, సొలస పుష్కర్ కుమార్, గొట్టాపు అప్పారావు, సీమకుర్తి సుబ్బారావు, చిట్టి శ్రవణ్ కుమార్, యశోద కళ్యాణ్, ఆంజనేయులు, యండమూరి అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో వాజ్ పేయి జన్మదిన వేడుకలు




**వలిగొండ, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శతజయంతిని పురస్కరించుకొని వలిగొండ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో టేకుల సోమారం గ్రామంలోని సాధన మానసిక వైకల్య కేంద్రంలో మధ్యాహ్న భోజన వితరణ కార్యక్రమం, పండ్ల వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రథసారధి పాశం భాస్కర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అటల్జీ దేశానికి చేసినటువంటి సేవను వారు తీసుకొచ్చినటువంటి సంస్కరణలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా క్రియాశీల సభ్యత్వముకు మాజీ ఏసిపి బొట్టు కృష్ణ, జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా సభ్యత్వ ప్రముకు రాచకొండ కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య, సీలోజు శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాక పుల్లయ్య, బచ్చు శ్రీనివాసు, ఉడుత భాస్కర్, మంగు నరసింహారావు, వలిగొండ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లోడె లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధరి దయాకర్ కార్యదర్శిలు ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం, యువ మోర్చా మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ, కీర్తి వెంకటేశం, మండలోజు రాజేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.



ధర్మారం మండల కేంద్రానికి చెందిన దేవి సిద్ధార్థకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మోకాలుకు తీవ్ర గాయలయ్యాయి. మోకాలు శస్త్ర చికిత్స కోసం కరీంనగర్ లోని కేపిఆర్ దావాఖానలో సిద్ధార్థ చేరాడు. సమాచారం తెలుసుకున్న విప్ లక్ష్మణ్ కుమార్ బుధవారం ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి, సిద్ధార్థను పరామర్శించారు.

*-ధర్మపురి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):*

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 25 (నిఘాన్యూస్):** రామేశ్వరంలోని సాయమ్మ బావి దగ్గర బుధవారం శభరిమఠం అయ్యప్ప సేవాసంఘం ఆధ్వర్యంలో వైవీ.శ్రీనివాసులరెడ్డి (బాబుస్వామి) సారధ్యంలో భక్తి శ్రద్ధలతో పడిపూజ మహోత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా రూపొందించిన వేదిక పై గణపతి, అయ్యప్పస్వామి, లక్ష్మీదేవి చిత్రపటాలను ఉంచి గురుస్వాములు పెట్రోలు బంకు రామకృష్ణ, లక్ష్మిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామి భక్తిగీతాలు ఆలపించి భజనలు చేశారు. పదునెట్టాంబడిపై కర్పూర దీపాలు వెలిగించి స్వామిని భక్తిశ్రద్ధలతో పూజించారు. కార్యక్రమానంతరం రెండు వేల మంది దీక్షదారులు, భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అరూర్ లో క్రిస్టమస్ వేడుకలు



**వలిగొండ, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో బుధవారం అంతపురం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా ఎక్స్ ఎంపీపీ చిట్టేడి జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహ రెడ్డి, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనుక చారి గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ సర్పంచ్ జినకల దానయ్య వలిగొండ సిపిఐ కార్యదర్శి పోలేపాక యాదయ్య మాజీ సర్పంచ్ పోలేపాక చెన్నయ్య మత్స్యగిరిగుట్ట ధర్మకర్త బండి రవికుమార్ మాజీ గ్రామ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు యాదవ సంఘం అధ్యక్షుడు కసరబోయిన లింగయ్య చర్చ్ పాస్టర్, పోలేపాక స్వామి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.

## షెకీనా చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### సీనియర్ పాస్టర్ అరుల్ అరసు అధ్యక్షన ప్రార్థనలో హాజరైన తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు





**తిరుపతి, డిసెంబరు 25 (నిఘా న్యూస్):** తిరుపతి కె.బి.లేఔట్ నందుగల షెకీనా చర్చిలో సీనియర్ పాస్టర్ అరుల్ అరుసు ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధనలు జరిగాయి. ముఖ్య అతిథిగా స్థానిక ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ తనకు క్రైస్తవులతో 40 సంవత్సరములు మంచి అనుబంధం ఉందని, తాను కాంట్రాక్టర్ గా మొదలు పెట్టినప్పటి నుండి తమ సంస్థలో క్రైస్తవులే ఉండేవారని, రోజుకు మూడు సార్లు భక్తిగా ప్రార్థనలు చేసుకొని, యేసు బోధనలు ఆచరించే వారని తెలిపారు. పాస్టర్లకు గౌరవ వేతనం, జెరూసలేం యాత్రకు ప్రభుత్వ సహాకారం అందిస్తున్నారని తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా చర్చి యువతి యువకులు ప్రత్యేక క్రిస్మస్ గీతాలాపన చేయగా, వందలాది క్రైస్తవ సోదరి,సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, జనసేన పార్టీ 38 వ డివిజన్ అధ్యక్షులు ఆర్.చంద్ర శేఖర్ (చందు), చర్చి పెద్దలు మోషే, రఘు, దయాలన్, జోయల్ పాల్గొన్నారు.

# నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం అటల్



కరీంనగర్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): వాజపేయి 100వ జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి వస్త్రాలు పంపిణీ చేసిన బీజేపీ నేత బేతి మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలకు కట్టుబడి దేశ భద్రతను, సంక్షేమాన్ని, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్లడమే కాకుండా స్వపక్షం, విపక్షాలకు ఆదర్శప్రాయుడు మన మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారి వాజపేయి గారని వారి 100వ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి కొనియాడారు. బుధవారం వాజపేయి చిత్రపటానికి నివాళులు అర్పించడమే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ 40వ డివిజన్ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించి వారికి పాంట్స్, షర్టులతో పాటు మహిళ కార్మికులకు చీరలు పంపిణీ చేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. అలాగే వాజపేయి 100వ జయంతి ఉత్సవాలను సంవత్సరం పాటు జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లాలోని వార్డులు, గ్రామాలు, మండలాల పరిధిలో చెడు వ్యర్థాలను, వాసనలను భరిస్తూ తమ ప్రాణాలకు తెగించి పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను స్థానిక బీజేపీ కార్యకర్తలు, నాయకులు అన్ని రకాలుగా ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నేత బేతి మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు బేతి సుమలత, కట్ట సాయికృష్ణ, వావిలాల రోహిత్ రెడ్డి, ఉమ్మెంతుల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎడ్ల రత్నాకర్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు



అశ్వారావుపేట, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): అశ్వారావుపేట పోలీసులు ఓ అంతరాష్ట్ర బైక్‌ల దొంగని పట్టుకున్నారు. భద్రాచలం రోడ్డులో సాధారణ తనిఖీలు చేపట్టిన పోలీసులను చూసి తడబాటుతో పారిపోవడానికి ప్రయత్నించడంతో పోలీసులు అతను పట్టుకుని తమదైన స్టైల్ లో విచారించగా సరిపల్లి నాగరాజు అనే వ్యక్తి ,రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఇప్పటివరకు 9 బైకులు దొంగతనం చేసినట్టు పోలీసులు వెల్లడించారు. చెడు అలవాట్లకు బానిసై బైకులు దొంగతనం చేసి తక్కువ రేటుకి అమ్మి సొమ్ము చేసుకుని జల్సాలకు పాల్పడుతున్నట్టు పోలీసులు విచారణలో గుర్తించారు. రికవరీ చేసిన పోలీసులు నిందితుడిని కోర్టుకు తరలించారు.

## రావి ఆకు మీద జీసస్ చిత్రం



వేములవాడ, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): వేములవాడ పట్టణానికి చెందిన మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆర్ట్ టీచర్ గా పని చేస్తున్న ప్రముఖ సూక్ష్మ కళాకారుడు లీఫ్ ఆర్టిస్ట్ ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ మిత్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్ మిత్రులు వారు ఎంతో పవిత్రంగా భావించే జీసస్, జన్మదినాన్ని పురస్కరించుకొని పండుగ జరుపుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సూక్ష్మ కళాకారుడిగా అనేక సందర్భాల్లో చారి ప్రభుత్వంచే ఉత్తమ చిత్రకారుడిగా, ఉత్తమ సైకత శిల్పిగా ఉత్తమ ఉపాధ్యాయునిగా 2024 లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు పొందారు. సుద్ధముక్కలతో పాటు ఆకులు పాలు, నీళ్లు, ఆకులు, బియ్యం గింజలు ఇతర వస్తువుల మీద కూడా శిల్పాలు చెక్కడం లో నేర్పరి. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ,ఇండియా బుక్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లాంటి పలు బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సంపాదించుకున్నారు. వీరు ప్రస్తుతం వేములవాడలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో ఆర్ట్ టీచర్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా రాఘవపట్నం గ్రామ పెద్దలు , క్రిస్టియన్ మత పెద్దలు అందరూ చోళేశ్వర్ చారిని అభినందించారు.

## అన్ని మతాల గమ్యం శాంతిని నెలకొల్పటమే

### క్రిస్మస్ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి



మధిర, డిసెంబర్ 25 (నిఘాన్యూస్): మధిర, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతి నెలకొల్పటం మానవ సంబంధాలను మెరుగుపరచడం కోసమే అన్నారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.బుధవారం మండల పరిధి బయ్యారం గ్రామ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఏసుక్రీస్తు ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు.నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకమని, శాంతి, సహనం, కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం అని సూచించారు.ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుందని, అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుందని అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## క్రిస్మస్ సందర్భంగా అన్నదానం



ప్రొద్దుటూరు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ పండగ సందర్భంగా పట్టణానికి చెందిన ఉప్పరపల్లి శ్రీపతి ఫ్యామిలీస్ ఎన్.వి.ఆర్.కన్స్ట్రక్షన్స్ వారి సంయుక్త సహకారంతో యాచకులకు, నిస్సహాయకులకు, సాధువులకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీపతి శ్యామసుందర్, షాలేం రాజు, నారాయణ రెడ్డి, సునీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు ఆశించిన... శాంతియుత లోక నిర్మాణం కోసం కృషి

### టిడిపి జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



మధిర, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): అహింసా,నీతి సత్యం,ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని, అయన ఆశించిన లోక నిర్మాణం, కోసం అందరూ పాటుపడాలని తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథ అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బుధవారం మధిర పట్టణం తెలుగు బాప్టిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో డాక్టర్ రామనాథం, మధిర తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు పాల్గొన్నారు.క్రిస్మస్ కేక్ను కట్ చేసి క్రైస్తవ కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ సర్వమతాలు మంచినే బోధిస్తాయని,అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడం కోసమేనని అన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చీలకు ఆహ్వానించి మత సామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవ. కొత్తపల్లి అజయ్ కుమార్, రేవ.జి ఏం సుధీర్, డాక్టర్ రెవ.రేజీనా సుధీర్, గద్దల స్వామి,ప్రకాశరావు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



వేములవాడ, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): వేములవాడ పట్టణంలో చలి తీవ్రతకు తట్టుకోలేక దేవాలయం సమీపంలో వున్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం కు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఎస్ ఐ మారుతీ హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు, ఉద్యోగంలో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ చేయటం అభినందనీయం అని భవిష్యత్ లో మరింత సమర్థవంతంగా డ్యూటీ చేస్తూ సమాజాన్ని రక్షిస్తారు అని యువకులను అభినందించారు. అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాత్రి వేళలో పట్టణంలో తిరుగుతూ ఎవరికైతే దుప్పటి లేదో వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. అని,రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతుంది కాబట్టి మీ ఏరియాలలో ఎవరైనా అభాగ్యులు ఉంటే వారికి కప్పుకోడానికి దుప్పట్లు లేనట్లు అయితే దుప్పట్లు దానం చేసి మానవత్వం చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ ఫౌండేషన్ ఉద్యోగులు ప్రశాంత్,గంగరాజు, అరుణ్ సింగ్, అరవింద్ అభ్యర్థులు రామ్ కుమార్, సాయి, రాకేష్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్ చిన్నారులు సిరి చందన, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు మార్గంలో నడవాలి



ప్రొద్దుటూరు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): క్రీస్తు మార్గంలో నడవాలని రెవరెండ్ కోలాటి రాజు తెలిపారు. క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మైదుకూరు రోడ్డులోని ఎస్పీజీ–1, గోకుల్ నగర్ లోని ఎస్పీజీ–2, దొరసానిపల్లెలోని ఎస్పీజీ–3, రామేశ్వరం సీఎస్ఐ, వైఎంఆర్ కాలనీలోని గోల్డెన్ జూబ్లీ తదితర అన్ని చర్చిల్లో అర్ధరాత్రి, ఉదయం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి దేవుని వాక్యాన్ని వినిపించారు. స్థానిక గోకుల్ నగర్ లోని ఎస్పీజీ – 2 చర్చిలో ఫాదర్ రెవరెండ్ కోలాటిరాజు మాట్లాడుతూ క్రీస్తు చూపిన సేవ, దయ, ప్రేమ మార్గాల్లో నడవాలన్నారు. మానవాళి శ్రేయస్సు కోసం క్రీస్తు భూమిపై అవతరించారని పేర్కొన్నారు. యేసు క్రీస్తు జన్మవృత్తాంతాన్ని, ఆయన మానవాళికి చేసిన మేలును వివరించారు. క్రిస్మస్ పండుగ విశిష్టతను యేసు ప్రేమతత్వాన్ని తెలిపారు. భక్తివిశ్వాసాలతో మనస్ఫూర్తిగా ప్రభువును ప్రార్థించాలన్నారు. క్రీస్తు మహిమలను, ఆయన మానవాళి కోసం చేసిన త్యాగాలను వివరించారు. దేవునిపట్ల విధేయులై ఉండి జీవించాలని తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా ప్రేమవిందు ఏర్పాటు చేశారు. రామేశ్వరంలోని సీఎస్ఐ చర్చిలో డివిజనల్ చైర్మన్ డాక్టర్ జాకోబ్ ఫ్రాంక్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు రాక లోకానికి శుభసూచకమని, ఆయన మహిమలను తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొని ప్రార్థనలు చేసి భక్తిగీతాలు ఆలపించారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఈ ప్రార్థనలు జరిగాయి. స్త్రీ మైత్రీ సభ్యులు ప్రదర్శించిన క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపే నాటకం అందరిని ఆకట్టుకుంది. స్థానిక శ్రీనివాసనగర్లోని మన్నా చర్చిలో ఫాస్టర్ పీటర్ క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను, క్రీస్తు మానవాళికి చూపిన సన్మార్గాన్ని వివరించారు.” ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనను నిర్వహించారు. క్రీస్తు రాక సందర్భంగా క్రైస్తవుల, విశ్వాసుల ఇంటి వద్ద, అన్ని చర్చీల వద్ద స్టాల్ లను ఏర్పాటు చేశారు.

# తనపై చేసిన ఆరోపణలు నిరూపించగలరా



ప్రొద్దుటూరు, డిసెంబర్ 25 (నిఘాన్యూస్): తనపై చేసిన ఆరోపణలు నిరూపించగలరా అని కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుందరయ్య కాలనీలో తాను అవినీతికి పాల్పడినట్లు చెబుతున్న వారు పరిశీలనకు వస్తే తానే వారిని స్వయంగా తీసికొని వెళ్తానని వివరించారు. వారి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని గమనించాలని తెలిపారు. తాను అపార్ట్మెంట్ టాప్ కనెక్షన్ కోసం ఎక్కడ డబ్బు స్వీకరించానో నిరూపించాలని కోరారు. కెవిఆర్ కాలనీలో రోడ్డు నిర్మాణం ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హయాంలో మంజూరైనదే అన్నారు. ఒక ప్రముఖ ఆర్యవైశ్య నాయకునికి వారు చెల్లించాల్సిన డబ్బు విషయంలో స్మశానంలో స్థలం ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాజన్న క్యాంటీన్ లో వంట మాస్టర్ కు స్థలం రాయించారని, రామేశ్వరంలో దేవుని మాన్యం రాచమల్లు ఇంట్లో పని చేసే వ్యక్తికి రాయించారని వివరించారు. వారి అరాచకాలు చూడలేకనే ప్రజలు ఓడించారని స్పష్టం చేశారు. అసలు కొత్తపల్లి పంచాయతీ విషయంలో వారి మనస్సులో మాట తెలపాలని సూచించారు. ఇటీవలే వార్డ్ మెంబర్ ఎన్నికలలో మీ పరిస్థితి గుర్తు లేదా అని ప్రశ్నించారు. వారు హెల్త్ క్లినిక్ కానీ, సచివాలయం కానీ కట్టలేదని, తాను నిర్మించిన పంచాయతీ కార్యాలయంలో రాచమల్లు స్వయంగా కితాబిచ్చిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. కల్వరీ టెంపుల్, చౌటపల్లి భూముల విషయంలో, ఎన్నికల ముందు స్థలాలు, కళ్యాణమండపం నిర్మాణాలు ఏమయ్యాయో తెలపాలని వివరించారు. సుందరయ్య కాలనీ విషయంలో కేంద్ర ప్రభుత్వ అధికారులతో అయినా విచారణ చేయించాలని స్పష్టం చేశారు. తాను అవినీతికి పాల్పడలేదని అగస్త్యేశ్వరాలయంలో ప్రమాణం చేసేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, టౌన్ బ్యాంకు డైరెక్టర్ సుబ్బారెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, పగిడాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదిక అవినీతి లేని దేశాలు

- ఏ శాఖలో ఏ స్థాయిలో ఉందని చూపడం
- ప్రభుత్వ పనుల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి
- అధికారులకు రోస్టింగ్ ప్రకారం పోస్టింగ్ ఇవ్వాలి
- ప్రతి ఫైలు ప్రభుత్వ వెబ్‌సైటులో పెట్టండి
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ రిపోర్ట్ విడుదల చేసిన మాజీ సిబిఐ జేడీ లక్ష్మీనారాయణ



హైదరాబాద్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): అవినీతి నిర్మూలన కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేస్తోంది. అందులో భాగంగా ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై సర్వే నిర్వహించింది. ఈ సర్వే నివేదికను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ప్రధాన సలహాదారులు మాజీ సిబిఐ జేడీ లక్ష్మీనారాయణ, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి విడుదల చేశారు. మాజీ సిబిఐ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అవినీతి అనేది ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య. అందుకని ట్రాన్సపరేషన్ ఇంటర్నేషనల్ అనే సంస్థ ప్రతి సంవత్సరం ప్రపంచంలో ఉన్న దేశాలకు ఒక ర్యాంకు ఇస్తోంది దానిని సిపిఐ అంటారు. ప్రజల దృష్టిలో మా దేశంలో అవినీతి ఎంత ఉంది అనే దానిపై ర్యాంకింగ్ ఇస్తారు. ఈ ర్యాంకింగ్‌లో నార్వే, స్వీడన్, స్విట్జర్లాండ్ ఈ దేశాలు టాప్‌లో ఉంటాయి. అంటే ఆ దేశాలలో అవినీతి లేదు. ప్రపంచవ్యాప్తంగా మిగతా దేశాల్లో అవినీతి ఏలా తగ్గించాలి అనే దానిపై పరిశోధిస్తున్నారు. అవినీతి వలన ప్రభుత్వంలో ఉన్న అధికారులు సరిగ్గా పనిచేయరు. ప్రతి దానికి ఏదో ఒకటి ఆశిస్తారు. ఆ తర్వాత నాణ్యత కూడా లోపిస్తుంది. రోడ్లు వేస్తారు కాని అవి ఆరునెలల్లోనే పోతాయి దానికి ప్రధాన కారణం అవినీతి. కాబట్టి అవినీతి అనేది ప్రతి ప్రాంతంలో ఉంది. ప్రతి ప్రభుత్వ శాఖలో ఉంది. అవినీతి ఏ స్థాయిలో ఉందనే దానిపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ మన తెలంగాణ రాష్ట్రంలో వారు వారి వాలంటీర్ల ద్వారా సర్వే చేసి అవినీతి ఏలా ఉందనే దానిపై మళ్లీ ప్రభుత్వానికే రిపోర్ట్ అందజేస్తారు. ప్రభుత్వాలు దీనిపై చర్యలు తీసుకొని అవినీతి తగ్గించాలి. తెలంగాణలో ఈ సారి చేసిన సర్వేలో 14345మందిని సర్వే చేశారు. అన్ని వర్గాల వారిని, గ్రామ, పట్టణ, జిల్లా, నగరాల వారీగా అడిగారు. చాలా మంది బ్రోకర్ ద్వారా ఇస్తున్నారని చెప్పారు. మేము ఈ సర్వే ద్వారా ప్రభుత్వాన్ని ఎత్తి చూపడం లేదు. రిపోర్టు ఇలా ఉందని చెపుతున్నాం. ప్రభుత్వం కూడా ఈ రిపోర్టు చూసి అవినీతి నిర్మూలనకు ఏం చేయాలి అనేది ఆలోచించాలి. ప్రజలకు, అధికారులకు మధ్యలో ఉన్న కాంట్రాక్టును తగ్గించాలి. ఉదాహరణకు ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంటును చూస్తే దానిని ఫేస్‌లెస్ అంటారు. ఇంతకు ముందు ఆఫీసుకు వెళ్లాల్సి వచ్చేది. కాని ఇప్పుడు అంతా ఆన్‌లైన్‌లో జరిగింది. దీనికి ప్రధాన కారణం అవినీతి. ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు ప్రజల నుంచి కూడా సలహాలు తీసుకోవాలి. ఇండిపెండెంట్ బాడీని ఏర్పాటు చేయాలి. రోడ్లు, ప్రాజెక్టులు నిర్మించేటప్పుడు దాని మానిటరింగ్ ప్రజలకు వదిలేయాలి. అనేక సంధర్భాల్లో మనం అవినీతిని తగ్గించే అవకాశం ఉంది. కాని దానికి కావాల్సింది చిత్తశుద్ధి. మాకు సంబంధించిన అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వడం అనేది ప్రభుత్వాలు మానుకోవాలనీఎవరూ బాగా పనిచేస్తే వారికి రోస్టర్ పద్ధతి ప్రకారం పోస్టింగ్ ఇవ్వాలి. ఈ రిపోర్ట్ ప్రభుత్వానికి విమర్శ కాదు. ఎందుకంటే అవినీతి ఉందనేది ప్రతి ఒక్కరికి తెలుసు, అది ఏ స్థాయిలో ఉందని అది అంచనా వేసి ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతోంది. ప్రభుత్వం దీనిని పాజిటివ్‌గా తీసుకొని ఇందులో ఏ విధమైన దిద్దుబాటు చెయ్యాలో ఆలోచన చేయాలనీ కోరారు. రిపోర్ట్ ఆవిష్కరణలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం కొన్నె దేవేందర్, కొమటి రమేష్‌బాబు, ప్రదీప్ రెడ్డి, గీతానంద్, బత్తిని రాజేశ్, కొక్కుల ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లివింగ్ క్రైస్ చర్చలో క్రిస్మస్ వేడుకలు

### వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని



తిరుపతి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తిరుచానూరు పంచాయతీలోని లివింగ్ క్రైస్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి ఘన స్వాగతం పలికిన చర్చి పాస్టర్, క్రిస్మస్ సోదర సోదరీమణులు. అనంతరం చర్చ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే పులివర్తి నాని అనంతరం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్మస్ సోదర సోదరీమణులు మధ్య క్రిస్మస్ పండుగా జరుపుకున్న స్థానిక ఎమ్మెల్యే. అనంతరం క్రిస్మస్ పండుగ సందర్భంగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే. అనంతరం క్రిస్మస్ పండుగ చర్చకు విచ్చేసిన సోదర సోదరీమణులు పేరుపేరున ఎమ్మెల్యే పులివర్తి నాని క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి



పాలేరు, డిసెంబర్ 25(నిఘా న్యూస్): పాలేరు నియోజకవర్గంలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఖమ్మం రూరల్ మండలంలో నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ,ఎదులాపురం, గుదిమళ్ళ, కొండాపురం గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో, తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాస్టర్ లు దయాకర్ రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో వావ్ ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో రామసహాయం అరవింద్ రెడ్డి తల్లి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేములవాడలో వాజ్ పేయి జయంతి వేడుకలు



వేములవాడ, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలను బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ వాజ్ పేయి భారత దేశం గర్వించదగిన బిడ్డ అని దేశ ప్రధానిగా ఆయన బడుగు బలహీన వర్గాలకు దేశ భద్రతకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేసారని ఆయన ఎందరో రాజకీయ నాయకులకు స్ఫూర్తి అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సిగ్నల్స్ లేక సతమత మవుతున్న ప్రయాణికులు



వేములవాడ, డిసెంబర్ 25 (నిఘా న్యూస్): తెలంగాణలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రానికి వివిధ ప్రాంతాల నుండి వాహనాలలో వస్తుంటారు. కానీ ఇక్కడికి వచ్చిన తర్వాత వాహనదారులకు సరైన ట్రాఫిక్ సిగ్నల్స్ లేక ఇబ్బందులకు గురవవుతున్నారు. ముఖ్యంగా వేములవాడ బస్టాండు దగ్గర తీవ్ర ఇబ్బంది కలుగుతుంది అటు కరీంనగర్ వరంగల్ ఇటు సిరిసిల్ల సిద్దిపేట కామారెడ్డి నుండి వచ్చే వాహనాలు పట్టణం లోని వాహనాలు నిత్యం భక్తులతో ఇటు పట్టణవాసులతో ఎప్పుడు రద్దీగా ఉండే వేములవాడ పట్టణం తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేక ప్రయాణికులకు ఎటు నుండి ఎటు వెళ్ళాలో అర్థం కానీ పరిస్థితి ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉంది. ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. ఇప్పటి కైనా ప్రధాన బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ కానీ ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.



## అక్రమ షెడ్లకు అడ్డాగా.. దుండిగల్ మున్సిపాలిటీ...

### గండిమైసమ్మలో జోరుగా అక్రమ షెడ్ల నిర్మాణాలు

### పట్టించుకోని దుండిగల్ మున్సిపల్ అధికారులు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండి మైసమ్మ తొమ్మిదవ వార్డులో అక్రమ షెడ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వ ఖాజనాకు గండి కొడుతూ మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దర్జాగా నాలుగు భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. ఇదే విషయాన్ని పలుమార్లు దుండిగల్ మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతధికారులు స్పందించి గండి మైసమ్మ పీఎస్ వెనుకాల జరుగుతున్న ఈ అక్రమ షెడ్ల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో అక్రమాలు

### దళారుల వ్యవస్థతో ఆందోళనకు గురవుతున్న రైతులు



**ఏటూరు నాగారం, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు గ్రామంలోని పిఎసిఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనూగోలు కేంద్రాలలో బారీ అవకతవకలు జరుగుతున్నాయని స్థానిక రైతులు వాపోతున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొన్నింటికీ అనుమతించినప్పటికీ ఏజన్సీ లలో జీసీసీ, ఐకేపీ, పీఏసిఎస్లకు అనుమతులు ఇవ్వగా ఏటూరు నాగారం మండల కేంద్రంలో గతంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల లో అనేక విమర్శలు వచ్చినప్పటికీ సంబంధిత జిల్లా అధికారులు మరల అనుమతులు ఇవ్వడంతో అదే అదునుగా చేసుకొని ధాన్యం కోనుగోలు కేంద్రాలలో తూనికల విషయంలో హెచ్చుతగ్గులు ఉన్నాయని రొయ్యూరు గ్రామ రెట్కతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి 40కేజీల ధాన్యం బస్తాలకు ఐదు కేజీల చొప్పున కట్ చేస్తూ క్వింటా ధాన్యానికి 10కేజీల చొప్పున కట్ చేస్తూ రెట్కతుల కష్టార్జితాన్ని ఈ పిఎసిఎస్ చైర్మన్, అతని అనుచరుల ద్వార కొనుగోళ్ళు నిర్వహిస్తూ రైతుల నడ్డి విరిస్తూ అక్రమార్జమే ద్వేయంగా చేసుకొని ప్రభుత్వ ఉత్తర్వులు కాలరాస్తున్నారు. ప్రభుత్వం చెప్పింది ఒకటైతే ఈ కొనుగోలు కేంద్రం చేస్తున్నది మరొకటి అవడంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కాగా సంస్థలు పనిచేస్తున్న కొందరు దళారులు ఇష్ట రాజ్యాంగ వివరించడంతో రైతుల పంటలు కొనుగోలు చేయకుండా దళారికి విలువిస్తూ కమిషన్ కోసం పనిచేస్తున్నారని స్థానిక రైతులు ఆరోపించారు. ఇటువంటి దళారి వ్యవస్థను నడిపిస్తున్న వ్యక్తులపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని ఇటువంటి సంస్థను పూర్తిగా నిలిపి వేయాలని రైతులు కోరారు.

## రాక్ బాల్ టీం సభ్యులకు స్పోర్ట్స్ కిట్ అందజేత



**మేడ్చల్, డిసెంబర్ 25(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన పురుషులు,మహిళల రాక్ బాల్ టీం జట్టు సభ్యులకు బుధవారం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త రొంండ మల్లారెడ్డి స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రస్థాయి జట్టుకు పూడూరు గ్రామం నుండి ఇద్దరు యువకులు ఇటబోయిన గోపాల్ యాదవ్,నిమ్మల ప్రశాంత్ యాదవ్ లు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణం అన్నారు. జాతీయస్థాయిలో జరిగే మ్యాచ్ లో ఇరుజట్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. టీమ్ సభ్యులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలు..

# మనుస్మృతి పాలనకు నిదర్శనం

- ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మనుస్మృతి దహనం
- మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
- సనాతన ధర్మం భారత రాజ్యాంగం అనే అంశంపై చర్చా గోష్టి

**శ్రీకాకుళం, డిసెంబరు 25 (నిఘా న్యూస్):** ప్రపంచ మేధావి నవ భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు మనుస్మృతి పాలనకు నిదర్శనమని దళిత సంఘాల జెఎసి ఆరోపించింది. శ్రీకాకుళం అంబేద్కర్ కూడలి వద్ద దళిత ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం మనుస్మృతి దహనం కార్యక్రమం చేపట్టారు. పార్లమెంటు వేదికగా అంబేద్కర్పై తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను తక్షణమే బర్తరఫ్ చేయాలని అంబేద్కర్ ఫోటోలతో నిరసన తెలియజేశారు. మనుస్మృతి గ్రంథం తగులబెడుతుంటే పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో సనాతన ధర్మం భారత రాజ్యాంగం అనే అంశంపై చర్చా గోష్టి నిర్వచించారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కళ్ళేపల్లి రాంగోపాల్, కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్క కృష్ణయ్య, పౌర హక్కులు వేదిక నాయకుల దానేశ్, మానవ హక్కులు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె వి జగన్నాథం, జన విజ్ఞాన వేదిక నాయకులు గొంటి గిరిధర్,మాల కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు,సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి డి గణేష్,కోత ధర్మారావు డిటిఎఫ్,కవి సంపాదకులు కృష్ణారావు, కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బెలమర ప్రభాకర్,అంబేద్కర్ విజ్ఞాన మందిరం కమిటీ ప్రధాన కార్యదర్శి బడే కామరాజు, సమతా సైనిక్ దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామారావు మాట్లడుతూ నిమ్న జాతులు వేదాలు చదువ రాదని, వినరాదని, చదివితే నాలుక తగ్గొయ్యాలని,వింటే చెవుల్లో సీసం కరిగించి పొయ్యాలని,మనుస్మృతి శాసించిందనీ వివరించారు. నిమ్న జాతులుపై కొచ్చే అవకాశం లేకుండా




అణగదొక్కబడేందుకు కారణమైన మనుస్మృతిని బహిరంగంగా 1927 డిసెంబరు 25న మహాద్ గ్రామంలో వేలాది మంది కార్యకర్తలు హర్షానాల మధ్య డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దహనం చేశారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చలనే కుట్రతో బీజేపీ ప్రభుత్వం ముందుకు పోతున్నదని దళిత ఆదివాసీ ప్రజాసంఘాలు, ప్రజలు పాలకుల పోకడలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల జనకీరావు, బొడ్డేపల్లి భుపతి రావు, విజికె మూర్తి, తంగి యర్రమ్మ, లింగాల అప్పన్న, కంఠ వేణు, కృష్ణవేణీ బాలు, గన్నెప్పాడు, బీవీ రమణ, చిన్నికృష్ణ, హరిప్రసాద్, రామప్పాడు, శ్రీనివాసరావు, బిటిఎ నాయకులు చీర రమేష్, జగన్ రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్ కార్పొరేషన్లో పార్కుల స్థలాల కబ్జా

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హైడ్రాకు సహకరించాలి
- కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి



**బాలాపూర్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్కుల స్థలాలు కబ్జా చేస్తున్న వారందరూ రాజకీయ నాయకులు, రాజకీయ అండదండలు ఉన్న బడా నేతలేనని, పేదలు ఎవరు లేరని, బడంగ్పేట్ కార్పొరేషన్ లో హైడ్రా హైడ్రాకు సహకరించి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పార్క్ స్థలాలు కాపాడాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన బీజేపీ యువమోర్చ నాయకులు రామిడీ శూర్పకర్ణ రెడ్డితో కలిసి ఆయన నాదర్ గుల్ బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ మేయర్ కమిషనర్ టీపిఓ, సంబంధిత అధికారులు సహకరించకపోవడంతో బిజెపి నాయకులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో హైడ్రా బడంగ్పేట్ కు వచ్చిందని ఆయన అన్నారు. బడంగ్పేట్ లోని మారుతి నగర్, గాయత్రి హిల్స్ లో ఎదేచ్ఛగా పార్కులు కబ్జా చేసుకుంటూ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టినా, అధికారులు గానీ, స్థానిక ఎమ్మెల్యే సబితారెడ్డికి తెలిసినా తగిన చర్యలు తీసుకోకపోవడంతో కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారని అన్నారు. స్థానికంగా బిజెపి నాయకులు ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా, ధర్నాలు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తూ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొట్టే విధంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హైడ్రాకు అడ్డుపడకుండా పార్కు స్థలాలు కాపాడదానికి సహకరించి తమ చిత్తశుద్ధినీ నిరూపించుకోవాలని ఆయన కోరారు. 19వ డివిజన్ గాయత్రి హిల్స్ లో గతంలోనే మున్సిపల్ అధికారులు పార్కు స్థలంగా గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేశారని, కొందరు కబ్జాదారులు అట్టి స్థలాల్లో నేడు రెండు జీ ప్లస్ వన్ ఇళ్ల నిర్మాణం, మారుతి నగర్లో 2,188 గజాల స్థలం కబ్జా చేసి ఐదంతస్తుల భవనం నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సరైన పత్రాలు, ఆధారాలతో హైడ్రా కు ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు సదరు స్థలాలను పరిశీలించారని అన్నారు. నిరుపేదలు ఇప్పటికే ఎక్కడైనా ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొని ఉంటే తాము దానికి వ్యతిరేకం కాదని, పార్క్ స్థలాలు ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మిస్తూ ప్రజలను మోసగిస్తూ విక్రయిస్తున్న వారు నిరు పేదలు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాలు, పార్క్ స్థలాలు కాపాడుకునేందుకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

## కంబాల చేరికతో బిజెపి బలోపేతం

- కాషాయి జెండాలతో రెపరెపలాడిన గోకవరం
- బిజెపి అధ్యక్షురాలు, దగ్గుపాటి పురందేశ్వరి
- సీఎండీ ప్రాంగణంలో భారీ బహిరంగ సభ

**గోకవరం, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామం కాషాయి జెండాలతో రెపరెపలాడింది. ఆధ్యాత్మికవేత, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు భారతీయ జనతా పార్టీలో చేరారు. గోకవరం తంటి కొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణంలో బుధవారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ వ్యవహరించారు. ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, విశాఖపట్నం ఎమ్మెల్యే, శాసనసభ ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇన్చార్జ్ సాగి కాశీ విశ్వనాథ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేలుకూరి సూర్యనారాయణ రాజు, రేలంగి శ్రీదేవి, కోడూరి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ముఖ్య అతిథులందరికీ కంబాల శ్రీనివాసరావు, రామసేన సభ్యులు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. తొలుత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి కంబాల శ్రీనివాసరావుకి బిజెపి



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు అయన అల్లుడు ఎన్నారై పవన్ కుమార్, దళిత నాయకుడు వరసాల ప్రసాద్, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, కట్టా సూర్య ప్రకాష్, కళ్యాణ్, గౌడ్ లక్ష్మి, ఉంగరాల అది విష్ణు, బత్తుల నానాజీ, ట్రాన్స్ జెండర్ సుబ్బా లక్ష్మితో పాటు కనివిని ఎరుగని రీతిలో దళితులు ముస్లింలు, అన్ని వర్గాలకు చెందిన సుమారు 11 వేల మంది భారతీయ జనతా పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తన రామసేన సంస్థ ద్వారా కుల మతాలకతీతంగా పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి, ఆపదలో ఉన్న ఎందరికో సహాయ సహకారాలు అందించారన్నారు. పండగ వాతావరణంలో కంబాల శ్రీనివాసరావు పార్టీలో చేరడం చాలా గొప్ప విషయంన్నారు. అనంతరం కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సంస్థను స్థాపించి కుల మతాల కతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని సూర్తిగా తీసుకుని రాజకీయలోకి రావడం జరిగిందిన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ రావూరి సుధా, పెద్దిరెడ్డి రవికిరణ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, బిజెపి మండల కన్వీనర్ సత్తి వెంకట రెడ్డి రామసేన సభ్యులు డాక్టర్ వల్లూరు జగన్నాధర శర్మ తదితరులు పాల్గొన్నారు




## ఉద్యోగుల పిఆర్సి ని ప్రకటించాలి

### వరంగల్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్

**వరంగల్, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అధ్యక్షతన టీఎన్జీవోస్ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. త్వరలోనే వాటి పరిష్కరించేందుకు కేంద్ర నాయకత్వం కృషి చేస్తుందని, జిల్లాలో వివిధ శాఖలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించేందుకు టీఎన్జీఓ సంఘం కృషి చేస్తుందని వారన్నారు. జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ యూనియన్ 75సంవత్సరాల చరిత్ర కలిగిన సంఘం అని, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం టీఎన్జీవోస్ సంఘం అని,సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా కొన్ని తీర్మానాలు చేశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సమస్య పరిష్కరించాలి, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి,పిఆర్సిని వెంటనే ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమానాయక్ ఉపాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, బత్తిని రమాదేవి, సహాయ కార్యదర్శులు శ్రీ జ్యోతి, రజిత, సునీత నాయర్, మధు, సిటీ అధ్యక్షులు శంకేశి రాజేష్, జిల్లా నాయకులు గణేష్, చిరంజీవి మహమ్మద్ యూసుఫ్, జోసఫ్, వంశీ కృష్ణ,, శ్రీనివాస్ రజినీకాంత్, నాగేశ్వరరావు, రాజు అశోక్, పృద్వి, వరంగల్ సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు,వర్ధన్నపేట యూనిట్ అధ్యక్షులు దేవేందర్, నెక్కొండ యూనిట్ అధ్యక్షులు చిట్ల శ్యాంసుందర్, నర్సంపేట యూనిట్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, సంగెం యూనిట్ కార్యదర్శి సతీష్, పంచాయతీ కార్యదర్శులు ఫోరం అధ్యక్షులు యాకుబ్ నాయక్ కార్యదర్శి సదానందం, వెటర్నరీ ఫోరం సహా అధ్యక్షులు రమేష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షులు రవికుమార్, కోపరేటివ్ ఫోరం అధ్యక్షులు మనోహర్ రావు కార్యదర్శి వినోద్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఫోరం అధ్యక్షులు సందీప్ విద్యాశాఖ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ కార్యదర్శి నిరంజన్ రెడ్డి ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఫోరం కార్యదర్శి సందీప్ ఐసిడిఎస్ ఫోరం నాయకురాలు రమాదేవి, మెడికల్ ఫోరం కార్యదర్శి రజనీకాంత్, ఈఎస్ఐ ఫోరం అధ్యక్షులు బొచ్చు ఆనందం తదితరు పాల్గొన్నారు .ఈ సందర్భంగా టిఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రిక్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.

## రాజన్న ఆలయ ప్రాంగణంలో అపచారం

### పోలీసులకు పిర్యాదు చేసిన పట్టణ బీజేపీ నాయకులు



**వేములవాడ, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** తెలంగాణా లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో అపచారం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు తమ పుట్టిన రోజులతో పాటు క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఉండే యాచకులకు, నిరాశ్రయులకు మాంసాహారంతో కూడిన ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. అయితే ఆలయ పరిసరాల్లోకి మాంసాహారం తీసుకు వెళ్ళొద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన ఆలయం సమీపంలోనికి వెళ్లి మాంసాహారంతో కూడిన ఆహారం పంపిణీ చేయడం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. విషయం తెలుసుకున్న స్థానిక బిజెపి నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని మాంసహారంతో కూడిన పాకెట్లను స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే ఆలయ ప్రాంగణంలో అన్య మతానికి చెందిన మాంసాహారం ప్యాకెట్లను పంపిణీ చేసిన వారిని ఆలయ యంత్రాంగం గమనించకపోవడం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. రాజన్న ఆలయంలలో తరచు ఏదోఒక వివాదంతో భక్తుల మనోభావాలు దెబ్బతినె సంఘటనల పై హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి జరిగిన సంఘటనపై ఆలయ ఈవోతో పాటు పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ నాయకులు డిమాండ్ చేశారు.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కార్యాలయాన్ని

# కడపలోనే కొనసాగించాలి

### సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ రఘునాథరెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** రైతులకు, మధ్యతరగతికి, వ్యాపార వర్గాలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్న ఈ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని సేవ్ పబ్లిక్ సెక్టార్ కన్వీనర్ రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ప్రొద్దుటూరులో జరిగిన సమావేశంలో కరపత్రాలను పలు సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రైతులకు, కర్షకులకు, మధ్యతగతి ఖాతాదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, కరవు పీడిత, వెనుకబడిన ప్రాంతమైన కడపలో బ్యాంకు ఉనికి ప్రాంతీయ అభివృద్ధికి కీలకంగా మారిందన్నారు. దేశంలో ఉన్న 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో అగ్ర స్థానంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉందని, 552 శాఖలతో, రూ 50 వేల కోట్ల టర్నోవర్ తో, రూ 802 కోట్ల లాభాలతో, రూ 4591 కోట్ల రిజర్వ్ తో వ్యాపారాభివృద్ధిలో మిగతా గ్రామీణ బ్యాంకులకన్నా అగ్రభాగాన ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 4 గ్రామీణ బ్యాంకులను విలీనం చేస్తున్నందున, నాలుగు గ్రామీణ బ్యాంకులలో కడపకు సంబంధించిన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అన్ని రంగాలలో వ్యాపార పరంగా అగ్రస్థానంలో ఉందని, ఇక్కడ 2,800 ఉద్యోగులు పనిచేస్తున్నారని, మిగిలిన మూడు గ్రామీణ బ్యాంకుల్లో ఉద్యోగులను కలిపినా అంతమంది లేనందున, ఏ బ్యాంకు అయితే డిపాజిట్లు, టర్నోవర్ ఎక్కువగా ఉంటే ఆర్థిక శాఖ మార్గదర్శకాల తొలి ప్రాధ్యాన్యత ప్రకారంగా తీసుకోవాలన్న సూచన ఉందని, దాని ఆహారంగా కడప ప్రధాన కార్యాలయాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఇప్పటికే రాయలసీమ ప్రాంతంలో ఉన్న హైకోర్టు, లా యూనివర్సిటీ, ఎంఎస్ఎంఈ కేంద్రం, గతంలో అనంతపురంనకు రావాల్సిన ఎయిమ్స్ను, ఇలాగా ఎన్నో రకాలుగా ఇక్కడి వాటిని ఇతర ప్రాంతాలకు తరలించి రాయలసీమ ప్రాంతాలకు అన్యాయం చేశారని, ఈ ఒరవడిని ఇలా కొనసాగించవద్దని కోరారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్రమణ్యం, కెవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వ్యాపారం టెక్నాలజీ, ఆర్ బి ఐ అనుమతించిన ప్రత్యేకమైన కరెన్సీ చెస్ట్ సౌకర్యం, సొంతభవనాలు ఏపిజిబికే మాత్రమే ఉన్నాయని, కడప లోనే కొనసాగించడం



సముచితమని కోరారు. 2006లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కడపలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంనకు 50 సెంట్ల విస్తీర్ణ స్థలాన్ని కూడా కేటాయించగా, 2015లో కడప నగరంలోని మరియాపురం వద్ద అన్ని సౌకర్యాలతో భవనాన్ని 15కోట్లతో నిర్మించారన్నారు. మిగిలిన ప్రాంతీయ బ్యాంకులకు సొంతభవనాలు కూడా లేవన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని గ్రామీణ బ్యాంకులకు స్పాన్సర్ బ్యాంకుగా కెనరా బ్యాంకు ఉండడం, ఆ కెనరా బ్యాంక్ హెడ్ ఆఫీస్ బెంగళూరులో ఉండడం కూడా కడపకు అడ్వాంటేజ్ గా ఉంటుందని,అలాగే వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా అవసరమన్నారు. ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, విలీనం తరువాత ఏర్పడ్డ బోయే రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేయాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమానికి కొనసాగిస్తామని త్వరలో ఓ సదస్సు నిర్వహిస్తామని సదస్సులో కార్యాచరణ నిర్ణయిస్తామని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు తవ్వా సురేష్ తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్, జోనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్బర్ భాష, ప్రొద్దుటూరు బ్రాంచ్ సెక్రటరీ నరసింహులు, గ్రంథాలయ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబ్జీ, డెవలప్ మెంట్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షుడు రామిరెడ్డి, కార్యదర్శి రాజశేఖర్, ఎల్ఐసి ఏజెంట్స్ ఫెడరేషన్ డివిజన్ కోశాధికారి కృష్ణ, ఎపిజిబి రాజేష్, జెవివి నాయకులు మురళీగుప్త, డాక్టర్ చక్రధర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com